# గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ

- సన్న కారు రైతుల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు
- రూ 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం
- నిరుపేద కుటుంబాలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించాలి
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2లో

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...




శనివారం 12, ఏప్రిల్ 2025 8 పేజీలు



- ఉగాది పండుగ నుంచి ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ
- 80 శాతం నిరుపేద ప్రజలకు లబ్ధి
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను చవి చూసిన మంత్రి

## నిరు పేదలందరికీ పూర్తిస్థాయిలో
# ఆహార భద్రత

వివరాలు 2లో..

మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తిస్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని బొజ్జవారి గుంపు కూనవరం రోడ్డులోని ఎస్ టి కోయ తెగకు చెందిన వంక శివలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవి చూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి, ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యంతో పాటు పాయసం, పులిహోర, సేంద్రియ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ, ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు.

# స్తంభాద్రి గుట్టకు మంటలు





ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : ఖమ్మం నగరంలోని ప్రముఖ దేవాలయం అయిన స్తంభాద్రి లక్ష్మీ నరసింహ స్వామి గుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గుట్ట చుట్టుపక్కల భారీగా నివాసాలు ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం నిర్మల్ హృదయ్ స్కూల్ వైపు ఉన్న గుట్టపై చెట్టుకొమ్మలు, చెత్త కు నిప్పంటుకోవడంతో అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు అప్రమత్తమై వెంటనే మంటలను ఆర్పి వేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

## అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే




- సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు.

2లో

## గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్






6లో

## రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి
- ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం లో ఆంధ్ర బ్యాంక్ కర్షక సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





7లో

## విఎం బంజర్ బస్టాండ్‌లో గంజాయి కలకలం

1.110 కేజీల గంజాయిని పట్టుకున్న విఎం బంజర పోలీసులు



6లో

# నిరు పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత

మొదటి పేజీ తరువాయి



మంత్రి సంతోషంగా తనివి తీర భోజనము చేసిన తర్వాత కుటుంబ సభ్యులను అభినందించి ఆయన మాట్లాడారు. నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రరాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.అనంతరం వంక శివలక్ష్మి తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మంత్రి దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అక్షరజ్యోతి పూలే

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావుపూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని, అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని, సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు. మహిళల హక్కులు,విద్యా బోధన,సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి స్త్రీలకు పునర్వివాహలు జరిపించారన్నారు. నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇచ్చే సన్నబియ్యం దత్తాత్రేయుడికి వరం

### దత్తాత్రేయుడే ప్రధాన సూత్రదారి

### ద్విచక్ర వాహనాలపై ఆంధ్రాకు తరలింపు

### దత్తాత్రేయుడి కింద ఆ నలుగురు





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం దారి మళ్ళుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి మండలానికి చెందిన ఓ అక్రమ బియ్యం వ్యాపారి, సత్తుపల్లి మండలంలో నాలుగు నుండి ఆరుగురు వ్యక్తులను అనుచరులుగా నియమించుకుని సన్న బియ్యాన్ని దారి మళ్ళిస్తున్నాడు. గతంలో కేజీ 19 రూపాయలు చెల్లించిన దత్తాత్రేయుడు, సన్నబియ్యానికి రూ.25 నుండి రూ.30 చెల్లిస్తుండటంతో అక్రమ వ్యాపారులు సన్న బియ్యాన్ని తెలంగాణ సరిహద్దు ప్రాంతం గురుభట్ల గూడెం గ్రామానికి తరలించి, డంప్ చేస్తున్నట్లు సమాచారం. శుక్రవారం సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్రమ వ్యాపారులు ద్విచక్ర వాహనాలపై సుమారు 4 క్వింటాళ్ళ బియ్యాన్ని దాటిస్తూ కనిపించారు. ఎవరికి తరలిస్తున్నారు.ఎక్కడి తరలిస్తున్నారని ప్రశ్నిచగా జంకూ, బొంకు లేకుండా దత్తాత్రేయుడుకి తరలిస్తున్నామని చెప్పటం విశేషం.ప్రతి రోజు ఆరుగురు వ్యక్తులు ఉదయం,మద్యాహ్నం,సాయంత్రం ఒక్కో ద్విచక్ర వాహనంపై 2 క్వింటాళ్ళ చొప్పున్న సుమారు 12 క్వింటాళ్ళ లెక్కన రోజుకు 4 టన్నుల బియ్యాన్ని తరలిస్తున్నారంటే అక్రమ దందా ఏ రకంగా జరుగుతుందో ఇట్టే అర్దం చేసుకోవచ్చు. గతంలో దొడ్డు బియ్యం కావటంతో అక్రమ వ్యాపరం జోరుగ సాగిందని, సన్నబియ్యం పంపిణీతో అక్రమ వ్యాపారం ఆగిపోతుందనుకున్నారు. కాని సన్నబియ్యాన్ని సైతం అక్రమ వ్యాపారులు దారి మళ్ళించి భారీగానే సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి పేదల రాతలు మార్చాలని చూస్తుంటే, అక్రమ వ్యాపారులు అధిక ధరల ఆశ చూపి పేదల కడుపుకొడుతూ ,వారి కడుపులు నింపుకుంటున్నారు. అక్రమ వ్యాపారుల ఆట కట్టించి పేదలకు అందుతున్న సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ



**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్) –** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారిని స్మరించుకొని సమాజానికి చేసిన సేవని చదువు పట్ల పేదవాళ్లకి ముఖ్యంగా ఆడబిడ్డలకి చదువు ఎంత ప్రాముఖ్యత ఉందో, మన నుంచి దూరమైన ఆయన చేసిన సేవలను గ్రహించి ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమే పాటు పడుతుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పినపాక నియోజకవర్గం లో ఆయన సుడిగాలి పర్యటన చేస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ,శాసనసభ్యులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం తాళ్లగొమ్మూరు దగ్గరలోని ముత్యాలమ్మ తల్లి దేవస్థానమును ముత్యాలమ్మ తల్లి దేవస్థానమును సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన కుటుంబాలకు విద్యా, వైద్యం, గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అలాగే యువతి యువకులకు, మహిళలకు, సన్న కారు రైతుల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ముఖ్యంగా విద్యా పరంగా ఎంతో శ్రద్ధ చూపి ప్రతి నియోజకవర్గంలో 3500 మంది పిల్లలు చదువుకునే విధంగా రూ 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నారని, రాష్ట్రం మొత్తానికి రూ 11600 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. పినపాక మండలంలోనీ చుట్టుపక్కల ఉన్న నిరుపేదలైన కుటుంబాలకు డాక్టర్లు రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండి వారికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగినన్ని మందులు అందజేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న భూభారత చట్టాన్ని ప్రజలకు అంకితం

### ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి

### రూ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ

### నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస కార్యక్రమం

### విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)–** గత పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 15 నెలల్లో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడ తగ్గ నీయకుండా అభివృద్ధితోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడికి అందే విధంగా ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేసి చూపెడుతున్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు లోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ప్రభుత్వ సహాయం లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామని, పేదవాళ్లే కావచ్చు ధనికులు కావచ్చు రూ 10 లక్షల వరకు పేదవాడికి జబ్బు చేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య కార్డు ద్వారా ఉచితంగా వైద్య సదుపాయం కల్పిస్తున్నామని, రూ 500 లకే ఉచిత గ్యాస్ పథకం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాస కార్యక్రమం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నిరుద్యోగ యువకులకు రూ 50 వేల నుంచి రూ 4 లక్షల వరకు అందించే కార్యక్రమాన్ని ఈనెల 14 తేదీ అంబేద్కర్ జయంతి రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబాలు తృప్తిగా సన్న బియ్యం తోటే భోజనాలు చేయాలని ఉగాది పండుగ రోజున ఈ బహుత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని, తమ ప్రభుత్వము వస్తే రైతులను రాజుని చేస్తామని వాగ్దానం చేశామని, అన్నమాట ప్రకారం రూ 2 లక్షల వరకు రైతన్నలకు రుణమాఫీ చేశామన్నారు. సన్న వడ్లు పండించే రైతన్నలకు ఎకరానికి రూ 500 లు బోనస్ ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వం దేనన్నారు. త్వరలో పినపాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఎప్పటి నుండో పరిష్కరించకుండా ఉన్న పులుసు బొంత ప్రాజెక్టును రాబోయే కొద్ది నెలల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోబోతున్నామని మంత్రి తెలిపారు. ఈనెల 14 న అంబేద్కర్ జయంతి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిల్పారామంలో భూభారత చట్టాన్ని ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోనీ మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే



సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లోప్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం అందించారని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్ష్యాల్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్థకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు, అజీజ్, కొచ్చెర్ల జోసెఫ్, కొచ్చెర్ల రాకేష్, సోమయ్య, బాజోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పి మేకల గుంపులో కలిసిన దుప్పి పిల్ల

### స్వాధీన పరుచుకున్న అటవీ అధికారి కరుణాకరచారి..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామానికి చెందిన కొందరు మేకల కాపరుల గుంపులో దారి తప్పిన దుప్పి పిల్లను మేకల కాపరులు గుర్తించారు. ఈ విషయం పెద్ద గొల్లగూడెం గ్రామ పెద్ద జలగం వాసు బాబుకు తెలపడంతో అయన రేంజ్ అటవీ అధికారి కరుణాకరాచారి కి సమాచారము ఇచ్చారు. అటవీ అధికారులు పెద్ద గొల్లగూడెం గ్రామానికి చేరుకొని మేకల గుంపులో కలిసిన దుప్పి పిల్లను స్వాధీన పరుచుకున్నారు. అనంతరం సురక్షితంగా దుప్పి పిల్లను కిన్నెరసాని అభయారణ్యానికి తరలిస్తున్నట్లుగా అటవీ అధికారి కరుణాకరచారి తెలిపారు. ఈ క్రమంలోనే దుప్పి పిల్ల సమాచారాన్ని అందించిన గొల్లగూడెం మేకల కాపరులను, గ్రామ పెద్ద జలగం వాసు బాబును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కోటేశ్వరరావు,బీట్ ఆఫీసర్ రామారావు, సిబ్బంది రాకేష్, పాల్గొన్నారు.

# నేడు ఇల్లందు పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బంది



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెంలో మిషన్ భగీర కు సంబంధించిన మోటర్లను రిపేరు చేయడం జరుగుతుందని, కాబట్టి శనివారం నీటి సరఫరాలో ప్రజలకు కొంత మేరకు ఇబ్బంది కలగవచ్చునని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డిఈ మురళి తెలిపారు. కాబట్టి నీటి సరఫరాలో జరిగే అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందని వారు తెలిపారు.

# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి

### సిడిపిఓ డి.సలోమి..

### ఘనంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు ఆరోగ్యం తోపాటు ఎదుగుదల ఉంటుందని సిడిపిఓ డి సలోమి సూచించారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ ఎర్రగుంట సెక్టార్ లోని అంగన్వాడీ సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో 9 మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలు తీసుకుంటే తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వేసవికాలం దృశ్య గర్భిణీలు పిల్లలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పుష్పలత, జ్యోతి, అంగన్వాడి టీచర్లు సుజాత, శ్రీదేవి, వాణి, పుష్ప, ఆశ వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాచలంలోని రెడ్డి సత్రం లో ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం జిల్లా మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, భద్రాచలం నియోజకవర్గ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలనతో తెలంగాణను దోచుకున్నారు

### కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై జనసేన అధ్యక్షుడు రహీమ్ ఫైర్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన కొనసాగించి తెలంగాణ రాష్ట్ర సంపదను కొల్లగొట్టారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన శుక్రవారం తీవ్రంగా ఖండించారు. దురదృష్టవశాత్తు పవన్ కళ్యాణ్ ఏపీకు ఉప ముఖ్యమంత్రి అయ్యారని అనడం ఆమె వివేకానికి నిదర్శనమని జరిగిన శాసనసభ ఎన్నికలలో తిరుగులేని మెజార్టీని సాధించి ప్రజల మద్దతుతో డిప్యూటీ సీఎం గా పదవిని చేపట్టిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే లిక్కర్ స్కాం కుంభకోణంలో ఊసలు లెక్కపెట్టి చిప్పకూడు తిని వచ్చిన కవితకు నోటి దురుసు తగ్గలేదని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కవిత ఐరన్ లెగ్ కారణంగా ఆంధ్ర ప్రదేశ్ లో జగన్, ఢిల్లీలో కేజ్రీవాల్, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాలు కుప్ప కూలిపోయాయని ఘాటుగా విమర్శించారు. జాగృతి పేరుతో తెలంగాణ ఆస్తులను దోచుకున్న కవితకు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేదని దుయ్యబట్టారు. గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం గుర్తు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. రాబోవు రోజులలో తెలుగుదేశం బీజేపీతో జట్టు కట్టి తెలంగాణలో జనసేన పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పొడి చెత్త సంచులను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్





**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్, కాకతీయ నగర్ వాసులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం పొడి చెత్త సంచులను పంపిణీ చేశారు.అయితే తడి,పొడి చెత్త లను వేరు చేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి ప్రజలు అందిస్తుండడంతో ఈ కొత్త ప్రయోగాన్ని జిల్లా కలెక్టర్ చేశారు. మున్సిపాలిటీ వారు పంపిణీ చేసే ఈ సంచుల్లో రోజువారి ఇంటి నుండి వచ్చే పొడి చెత్తను మాత్రమే ప్రజలు నిలువ చేసి భద్రపర చాలని, ప్రతి వారంలో రెండు రోజులు (బుధ, శని) మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి నిలువ ఉంచిన పొడి చెత్తను సేకరిస్తారని తెలిపారు. తడి చెత్తను మాత్రం యధావిధిగా ప్రతిరోజు ఇండ్ల ముందుకు వచ్చే మున్సిపల్ వాహనానికి అందించాలని కమిషనర్ కోరారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజల్లో చెత్తను తడి మరియు పొడిగా విభజించుటలో అవగాహన కొరకు ఈ కార్య క్రమమును అమలు పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, శానిటరీ ఇన్స్పెక్టర్ లాలియా, జవాన్లు మరియు ఆర్పీలు టిఎంసి, సిఓ లు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తిని నిజం చేయాలన్న ఉద్దేశంతో ఇల్లందు సబ్ డివిజన్ పోలీస్ శాఖ వారు ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం స్థానిక అయిత ఫంక్షన్ హాల్ లో ఈ ఉచిత కంటి శిబిరాన్ని డిఎస్పి చంద్రబాను ప్రారంభించారు.ఖమ్మం మ్యాక్స్ విజన్ డాక్టర్ లు శరత్, నరేందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత కంటి పరీక్షలను ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని లోని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సుమారు వందమంది సద్వినియోగం చేసుకున్నారు. తొలుత ఈ శిబిరానికి హాజరైన పోలీసులకు ప్రధమ చికిత్సలు చేయించి, ఏమైనా కంటి సమస్యలు ఉన్నవారిని ఆపరేషన్ కోసం ఖమ్మం మ్యాక్స్ విజన్ ఆస్పత్రికి తరలిస్తున్నామని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు అధికారి, గుండాల ఇల్లెందు టేకులపల్లి సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొనట్లు ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

# ఘనంగా జ్యోతిభా ఫూలే 198వ జయంతి వేడుకలు






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** శుక్రవారం మహాత్మ జ్యోతిభా పూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కన్వీనర్ ఇ. ఇందిర ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరములో ఉదయం జయంతి కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా అదనపు కలెక్టర్ వి. వేణుగోపాల్, జిల్లా మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ మహాత్మ జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూల మాలను వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వి. వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు.అనంతరం అయన మాట్లాడుతూ శ్రీమహాత్మ జ్యోతిబా పూలే జీవితచరిత్ర భావితరాలవారికి ఆదర్శనియమన్నారు.సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడని స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడని తెలిపారు.1848 సంవత్సరములో బాలికల చదువు కోసం ప్రత్యేకంగా బాలికల పాఠశాలను నెలకొల్పినాడని స్త్రీ విద్యాకై ఎంతో కృషిచేసినారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ పూలే కార్యాచరణ మహోన్నతమైనది ఆయన చేసినటువంటి పోరాటం, చూపించిన చొరువ నేటితరం వారు అచరించాలని ఆయన అన్నారు. ఈ కార్యాక్రమములో కొదుమూరు సత్యనారణ, బొర్రా జయమ్మ, ముదిండ రాంబాబు, ఆర్. సుధాకర్, రామ తులసి, మిట్టపల్లి సాంబయ్య, మీనాక్షి , బండి రాజుగౌడ్, కాపర్తి వెంకటా చారి, కురిమెళ్ళ శంకరయ్య ,భుపతి శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, వెముల రమణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయంలో భజనలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మొద్దుల గూడెం గ్రామంలోని రామాలయంలో జరుగుతున్న భజన కార్యక్రమంలో పాల్గొని భజన బృందంతో పాటు కీర్తనలు ఆలపించారు. ఈ క్రమంలోనే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వాదాలు అందజేశారు. ఇదిశలోనే అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, గ్రామ పెద్దలు బచ్చు సత్యనారాయణ, ఏకులు పోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా భాస్కరరావు (సియం) ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, బాల రామారావు,చెల్లగళ్ల కేశవరావు, బొంతు రాజశేఖర్, దొండపాటి రామారావు, శ్రీను, కాకర్లపూడి సుబ్బారావు,ములగపాటి రాంబాబు,భూ బత్తుల శివ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగ రచనా స్ఫూర్తి పూలే

### అంబేద్కరిస్ట్, సింగరేణి మాజీ జీ.యం శనగ వెంకటేశ్వర్లు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించుటకు పులేను స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగాన్ని రచించాడని అంబేద్కరిస్ట్, సింగరేణి రిటైర్డ్ జీ.యం శనగ వెంకటేశ్వర్లు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని తెలంగాణ బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం అధ్యక్షతన శుక్రవారం ఇందిరా,మహిళా శక్తి క్యాంటీన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రాహ్మణాధిక్య కాలంలో చాతుర్ వర్ణ వ్యవస్థలో అట్టడుగు వర్గాలైన శూద్రుల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి పూలే అని కొనియాడారు.బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని పారద్రోలుటకు సామాజిక ఉద్యమం చేసిన పూలేని గురువుగా భావించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేసారు. మహిళలకు పాఠశాలలను నెలకొల్పి ,అణగారిని వర్గాలకు విద్యను అందించిన ఆధునిక సాంఘిక సంఘ సంస్కర్త పూలే అని తెలిపారు.శూద్రులు అభ్యున్నతి కి పాటుపడిన పూలేని ఆ నాటి కాలంలో ప్రజలే మహాత్మా అని పిలుచుకున్నారని తెలిపారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యస్.సీ.యస్.టీ.మైనార్టీ నాయకులు షేక్ నబీ సాహెబ్,ధర్మారావు శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, గొడ్ల మోహన్ రావు, గుర్రం లక్ష్మయ్య, శనగ రామచందర్ రావు, కుదురుపాక వెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, కొప్పుల సీతారాములు, బిల్లా ముత్యం, పిల్లి మల్లేష్, బోసెట్టి సాంబయ్య, జూపూడి ప్రభాకరరావు, రజనీ బాబు, గడిదేశి ప్రభాకర్, కోండ్రు మహేష్, ఇసనపల్లి నాగరాజు, వాసుమల్ల సోమయ్య, గార వెంకట రత్నం, కోలెం రామక్రిష్ణ, గుగులోత్ రాములు, కుచ్చలపాటి శంకర్, అలువాల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 27న చలో వరంగల్

### బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ

### పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు, వనమా



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. శు క్రవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు కొత్తగూడెంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చలో వరంగల్ పోస్టర్ ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ స్థాపన కోసం బిఆర్ఎస్ పార్టీ స్థాపించబడి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పార్టీ రజతోత్సవ కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రజతోత్సవ సభకు పార్టీ సభకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతలక్ష్మి, మాజీ ఎంపీపీ లు బాధవత్ శాంతి, భూక్యా సోన, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంత పూరి రాజు గౌడ్, ఆత్మకమిటి ఛైర్మెన్ బత్తుల వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బి శ్రీనివాస్, పిల్లి కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్,మైనారిటీ నాయకులు అహ్మద్ యువ నాయకులు బొమ్మిడి శ్రీకాంత్, అశోక్, నిజాముద్దీన్, నౌతన్, కన్నీ, బాచి, అరుణ్,కిమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లేక రోగుల ఇక్కట్లు

### ప్రాణాపాయ స్థితిలో ఇతర ఆసుపత్రులకు పంపలేకపోతున్న డాక్టర్లు




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం లేక పోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇల్లందు మండల కేంద్రంలో ఉన్న ఈ వైద్యశాలకు ప్రతిరోజు 500 నుండి 800 వరకు అవుట్ పేషెంట్స్ వస్తుంటారు. ఇందులో ఆరోగ్యం విషమించిన వారిని బెడ్ పై ఉంచి వైద్య సేవలు అందిస్తుంటారు. ఏదైనా ప్రమాదం సంబంధించిన లేక, ఆస్పత్రి నుండి అత్యవసరంగా మెరుగైన వైద్య సేవల కోసం రోగులను ఖమ్మం, కొత్తగూడెం ఆసుపత్రులకు తరలించాలన్న అంబులెన్స్ లేకపోవడంతో డాక్టర్లు సైతం ఏమి చేయలేకపోతున్నారు. అంతేకాకుండా ఒక్కోసారి సమయానికి 108 అంబులెన్స్ లేకపోవడంతో కూడా రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను కేటాయించినట్లయితే ఈ పరిస్థితి ఉండదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు అత్యవసరంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అధిక మొత్తం వెచ్చించి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసిస్తున్నదని రోగుల తాలూకు కుటుంబాలు వాపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఇల్లందు ప్రభుత్వం ఆస్పత్రికి ఒక అంబులెన్స్ ను కేటాయించినట్లయితే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుంటుందని, తద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చునని పలువురు భావిస్తున్నారు.

# కేటీపిఎస్ 5,6 దశలలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ లోని కేటిపిఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలో ఎంసిఆర్ హాల్ కేటిపిఎస్–5 స్టేజి లో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ మహాత్మా జ్యోతిరావ్ పూలే సాధారణ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టానష్టాలను భరించి..కుల నిర్మూలన, అంటరానితనం,అవిద్య మొదలగు సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అలాగే మహిళల కొరకు భారత దేశంలోనే మొదటి పాఠశాలను ఏర్పాటుచేసి స్త్రీ విద్యను ప్రోత్సహించిన గొప్ప దార్శనికుడని కొనియాడటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే మనం పూలే గారికి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు టి సత్యనారాయణ, పి . కృష్ణ, బి. మోక్షవీర్, డిప్యూటీ సిసిఓ పి రామారావు, ఇన్ చార్జ్ ఎస్ఈ ఎన్ రాంబాబు, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడవాడలా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలి

### మాల మహానాడు నాయకులు బొజ్జా రమేష్



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మాల మహానాడు జిల్లా నాయకులు బొజ్జా రమేష్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి హరిజనవాడలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పండుగలా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే జరుగునున్న జయంతి వేడుకలలో అధిక సంఖ్యలో యువత భాగస్వామ్యం వహించాలని ఆయన కోరారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### బిజెపి జాతీయ కిషన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) అకాల గాలి దుమారం వర్షం కారణంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి, రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు కేరళ బిజెపి పార్టీ ఇన్చార్జ్ గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల అకాల గాలి దుమారానికి నష్టపోయిన వరి, మామిడి, మొక్కజొన్న, పంటలను శుక్రవారం గోలి మధుసూదన్ రెడ్డి స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేలాది హెక్టార్లలో వరి, మామిడి, మొక్కజొన్న, పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వరి, మామిడి, ప్రస్తుతం కోత దశలో ఉన్నాయని ఇలాంటి సమయంలో అకాల వర్షాలు రైతులను అపార నష్టాన్ని మిగిల్చాయి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకి ఎకరానికి రూ 30,వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూద్రి రామలింగేశ్వర రావు, రాష్ట్ర బిజెపి నాయకులు ఈవి రమేష్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు, జుజ్జూరి రమేష్, మాజీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, జిల్లా కిషన్ మోర్చ ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, గుగులోతు మోహన్ నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు భూక్యా కుమార్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగులోతు రాజేష్, గుగులోతు శ్రీనివాస్, భూక్య రాంపండు, గుగులోతు రాంబాబు, మరకాల రవీందర్ రెడ్డి, చిన్నం సురేష్, వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థి వంశీ

**-ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వంశీ**
**- వారం రోజులుగా మృత్యువుతో పోరాటం.**
**- ఫలించని అధ్యాపకులు, తోటి విద్యార్థుల ప్రార్థనలు**
**- రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్.**

**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్...**






మృత్యువుని జయించి కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి వస్తాడనుకుని ఆశించిన ఉపాధ్యాయులు, మానవతావాదులు, మండల ప్రజలు, తోటి విద్యార్థులు, స్నేహితుల ఆశలను అడియాసలు చేసి ఆరు రోజులు మృత్యువుతో పోరాడి ఓడి మృత్యువు ఒడికి చేరాడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి సడియం వంశి. జడ్పీహెచ్ స్కూల్లో వి ఎం బంజర్ లో 9వ తరగతి చదువుతున్న సడియం వంశీ స్కూల్ నుండి ఇంటికి సైకిల్ పై వెళుతుండగా గత సోమవారం మృత్యువు లారీ రూపంలో దూసుకొచ్చింది. లారీ ఢీకొట్టడంతో చక్రాల కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆరు రోజులు హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. తిరిగి వస్తాడు అనుకున్న పేద తల్లితండ్రులకు కడుపు కోత మిగిలింది. చౌడారం గ్రామంలో విషాదం నెలకొంది. ఎంఈవో సత్యనారాయణ వియ్యం బంజర్ హైస్కూల్ ఉపాధ్యాయులు వంశీకి వైద్య ఖర్చులకు విరాళాలు సేకరి ంచి అందించి సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో పోస్టులు పెట్టారు. స్పందిం చిన మానవతావాదులు, దాతలతో విరాళాలు సేకరించి కొంత మొత్తాన్ని తల్లిదండ్రులకు అప్పగించి తమ విద్యార్థి పూర్తిగా కోలుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు. వారి ఆశలు అడియాసలై వంశీ పరిస్థితి విషమించి కానరాని లోకాలకు పోయినవ య్యాడు. స్పందించిన దాతలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బంధుమి త్రువులు వంశీ మృతి చెందడంతో దిగ్భ్రా ంతి చెంది విచారం వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు భద్రతా ప్రమాణాలు ఏర్పాటు చేయాలి**

పెనుబల్లి, వియ్యం బంజర్ గ్రామాలను కలుపుతున్న జాతీయ రహదారులలో పాఠశాలలు, ప్రమాదకర యూటర్న్ వద్ద రోడ్డు భద్రత ప్రమాణాలు ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీ నేతలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. విద్యార్థి వంశీ కీ జరిగిన ప్రమాద ఘటన ప్రాంతం వివిఎం బంజర్ నుండి కొత్తగూడెం వైకు వెళ్లే జాతీయ రహదారి బీసీ కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి, మసీదుకు వెళ్లే రోడ్డు మార్గం యూటర్న్ మార్గంలో ఆ ప్రదేశంలో గతంలో కూడా అనేక ప్రమాదాలు సంభవించాయి.

అక్కడ జరిగిన ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కోల్పోగా కొందరు గాయాల పాలయ్యారు. తరచూ ఆ ప్రదేశంలో ప్రమాదాలు జరుగుతున్నా నేషనల్ హైవే నిర్వహణ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల్లో వ్యక్తం అవుతుంది. పెనుబల్లి గ్రామంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న యూటర్న్, కాలనీ మసీదుకు వెళ్లే రోడ్డు వద్ద యూటర్న్ తరచూ ప్రమాదాలు గురవుతున్న సంబంధిత అధికారులు ప్రమాద సూచికలు గాని, రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడం స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని రాజకీయ పార్టీ నాయకులు, వాహనదారులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం క్రింద వివిధ కార్పొరేషన్లు ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈ-బీసీ,మైనారిటీ లకు మీసేవ కేంద్రా లలో ఇప్పటి వరకు ఆన్లైన్ లో దర ఖాస్తు చేసిన దరఖాస్తుదారులు పలువురు అట్టి దరఖాస్తు ప్రతులు హార్డ్ కాపీలు కార్యాలయంలో అందజేయాలని చింతకాని మండల ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు అన్నారు. మీసేవ కేంద్రాలలో సెలవు దినములలో సైతం కొత్తగా దరఖాస్తు చేసు కునే దరఖాస్తుదారులు కూడా వారి దరఖాస్తులు రెండు సెట్లు సంబంధిత జతపరచవలసిన ధ్రువ పత్రములతో కలిపి 12-4-2025,13-4-2025,14-04-2025 తేదీలలో సాధారణ సెలవు దినములైనప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయం చింతకాని లో కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

## భద్రాద్రి ముత్యాల తలంబ్రాల పంపిణీ



**మధిర, సూర్య మేజర్ న్యూస్**

భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను తెలంగాణ ఆర్టీసీ కార్గో ద్వారా మందస్తుగా 151 రూపాయలు చెల్లించి బుకింగ్ చేసుకున్న భక్తులకు శుక్రవారం మధిర డిపో మేనేజర్ డి. శంకర్రావు వారి వారి ఇంటి వద్దకు వెళ్లి తలంబ్రాల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవి రావు ,బివి రావు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.ఆర్.రెడ్డి మధిర కార్గో ఎగ్జిక్యూటివ్ ఉపేందర్ మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ సన్న బియ్యంతో భోజనం చేసిన ఏం ఎల్ ఏ మట్టా దంపతులు

**- కృతజ్ఞతలు తెలియజేసిన ఆదివాసి కుటుంబ సభ్యులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక గుడిపాడు రోడ్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ సన్న బియ్యం తో ఆదివాసీ సోదరుడు గంటా విష్ణు నివాసం లో ఆదివాసీ కుటుంబ సభ్యులు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులుభోజనం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం గురించి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలతో మాట్లాడి పథకాలు గురించి తెలియజేసినారు . పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ సన్న బియ్యం ఇవ్వటం పట్ల గుడిపాడు ఆదివాసీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆదివాసీల ఇంటికి వచ్చి వారి ఇంట భోజనం చెయ్యటం పట్ల ఆదివాసీ సోదర కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం గా వుంది అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, కొల్లి నరసింహ రావు, పూచి గోవర్ధన్, పూచి ఏశోద, వీరాస్వామి, జొన్నలగడ్డ కృష్ణ వంశీ మరియు సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## హైవేలపై ప్రమాద ప్రాంతాల్ని గుర్తించండి

**- సిఐ ముత్తులింగంకి వినతి పత్రం అందజేత**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐ ముత్తు లింగంకు వినతిపత్రం అందించారు. ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించాలని, ప్రథమంగా ప్రభుత్వ హాస్పటల్ నుండి వస్తున్న రహదారునికి ఆపోజిట్ గా ఉన్న నేషనల్ హైవే రోడ్డు దాటే సందర్భాలలో అనేకమందికి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, తక్షణమే రోడ్డు హైవే, పోలీసు వారు సహకారంతో , ఇటువంటి దుర్ఘటన అదుపు చేయటానికి తగిన ప్రణాళికలను రూపొందించాలని, సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రంలో పేర్కొంటూ సి.ఐ, ముత్తులింగం గౌడ్ గవినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠలావు మాట్లాడుతూ, సిఐ సానుకూలంగా స్పందించారని, తక్షణమే నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం. తిరపతి రావు, మండల కమిటీ సభ్యులు తడికమల చిరంజీవి, వేణువులు తదితరులు పాల్గొన్నారు.....

## స్ఫూర్తిస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**-పేద వెటర్నరీ సైన్స్ విద్యార్థికి రూ. 1లక్షలు చెక్కు అందజేత.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




వెటర్నరీ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రణీత్ కు స్ఫూర్తి ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం అందించారు. పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామానికి చెందిన విద్యార్థి సాతునూరి ప్రణీత్ వరంగల్ జిల్లా మామునూరులో సైన్స్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రణీత్ తల్లిదండ్రులు శ్రీనివాసరావు కమల కుమారులు వ్యవసాయ కూలీలుగా కేవలం సాగిస్తున్నారు. నిరుపేదలైన తల్లిదండ్రులు చిన్న కుమారుడు ప్రణీత్ చదువుకి ఫీజులు కూడా కట్టలేని పరిస్థితితో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తన కుమారుడు చదువుకి స్ఫూర్తి ఫౌండేషన్ సహాయం చేస్తుందని రామారావు ద్వారా ఫౌండేషన్ దాతల దృష్టికి తీసుకెల్లారు. స్పందించిన స్ఫూర్తి ఫౌండేషన్ సంవత్సరం ఫీజు నిమిత్తం రూ. 1లక్షలు చెక్కుని తల్లిదండ్రులకు అందించారు. పేద విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులకు, నిర్వాహకులకు విద్యార్థి కుటుంబ సభ్యులు, కరాలపాడు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## విశ్వశాంతిలో పూలే జయంతి వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



దీన జనుల సముద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె 198వ జయంతి వేడుకలను సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం పూలే చిత్రపటం వద్ద పుష్పాలను ఉంచి నివాళి ఘటించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసారని సృజన నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కొరకు విద్యా సంస్థలను, వితంతువుల సంక్షేమం కొరకు ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసిన త్యాగధనుడు పూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధుసూదన రాజు, పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయండి

**-చలో వరంగల్ పోస్టర్ను ఆవిష్కరణ**
**-మధిర మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం**
**-మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర మాజీ విత్తనభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు**





**మధిర సూర్య మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మధిర మండల పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో పూర్తిగా విపలం అయిందన్నారు.హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చలో వరంగల్ పోస్టర్ను ఆవిష్కరించారు.

## విఎం బంజర్ బస్టాండ్ లో గంజాయి కలకలం.

**- 1.110 కేజీల గంజాయిని పట్టుకున్న విఎం బంజర పోలీసులు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** వియ్యం బంజర బస్టాండ్ లో గంజాయి కలకలం రేగింది. వియ్యం బంజర బస్టాండ్ లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు వియ్యం బంజర పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రంలోని కోరమనూరు ప్రాంతం నుండి భద్రాచలం మీదుగా భద్రాచలం నుండి విజయవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారం అందింది. వియ్యం బంజర్ ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బందితో కలిసి పక్కా ప్రణాళికతో వ్యవహరించి గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన బోయిన వెంకటరమణగా గుర్తించారు. అతని వద్ద నుండి సుమారు రూ. 70 వేలు విలువచేసే 1.110 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పంచనామా చేసి వ్యక్తిని, గంజాయిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు.

# గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాంధీజీ పై గాడ్సే తూటా పేల్చి హత్య చేశాడని, గాడ్సే ఆలోచన ధోరణిని అవలంబిస్తున్న ఆయన వారసులను అడ్డుకుందామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు.రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుందనీ ఖమ్మం నగరం 47,35 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నాళం సతీష్, యూసఫ్, వెన్నా పండు, బాలిని శ్రీనివాస్ నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. కాలవొడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి బురద రాఘవపురం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను ప్రజలు నిరసించాలన్నారు. దేశాన్ని పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందన్నారు. రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిస్తూ దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్)పాల్గొని ప్రసంగించారు . కాంగ్రెస్ నేతలు మిక్కిలినేని నరేంద్ర , కొప్పెర ఉపేందర్,కన్నం ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీద బేగం,బాణాల లక్ష్మణ్(ఓ బి సి పట్టణ అధ్యక్షులు), నరాల నరేష్(ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షుడు), బోజేడ్ల సత్యనారాయణ(ఏ .ఎం.సిడైరెక్టర్), సింగం అంజయ్య, ఏ .కే.రావు,వెంకన్న (ఎస్.వి టైలర్స్),బాలిని రమేష్,ఎస్. కే జాకీర్,నిమ్మలబోయిన సురేష్, ఎస్. కే జానీ మియా,బద్రి,ఎస్. కే జానీ,రేగు లింగుస్వామి,మరాఠీ రమేష్,గోపి, బొమ్మ ఉదయ్, లక్కీ ఉపేందర్, సముద్రాల శ్రీనివాస్, పత్తికొండ శ్రీను,ఎస్.కే రషీద్, ఎస్. కే. రజ్జి , తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్‌కు
# ఘనంగా నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** సామాజిక కార్యకర్త,కుల వ్యతిరేక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాల వేసి నివాళులర్పించారు .ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ... సంఘసంస్కర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత అనగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు సత్య సమాజ్ (సత్య అన్వేషకుల) సంఘమును స్థాపించిన సంస్కరణల ఉద్యమాలలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా అన్ని మతాలు కులాలు ప్రజలు ఈ సంఘంలో భాగంగా కావచ్చు ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది అని అనేకమైన గొప్ప మార్పుల దిశగా జ్యోతిరావు పూలే పరిగణించబడ్డాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,టి.పి.సి.సి సభ్యులు జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు ,కామేపల్లి పి . ఏ.సి.సి.చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్.టి. ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ రషీద్ కార్పొరేటర్లు రాపర్తి శరత్, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ నగర అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, గడ్డం వెంకటయ్య, బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, కాళంగి కనకరాజు, సంపటం నరసింహరావు, కిలారి వెంకటరమణ,షేక్ గౌస్ పాషా, ఏ.ఎం.సి.మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహ్మద్ ఫజల్, షేక్ రజీ భాయ్,బొమ్మ ఉదయ్, బలుసు లక్ష్మి,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ బండారును సన్మానించిన కోల్డ్ స్టోరేజ్ యజమానులు





**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి లను మధిర కోల్డ్ స్టోరేజ్ యజమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుమతితో మధిర మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ చేయుటపై ప్రస్తావించారు. అదేవిధంగా ట్రేడర్లు అందరు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.రెగ్యులర్ మార్కెట్ చేయుట వలన ఈ ప్రాంతంలో ఉన్న రైతులకు న్యాయం జరుగుతుందని ఏ ఒక్క రైతు పండించిన పంట ఇబ్బంది పడకుండా అమ్ముకొనుటకు అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని కోల్డ్ స్టోరేజీల యజమానులు, ట్రేడర్లు, ఏఎంసీ సెక్రటరీ చంద్రశేఖర్ సూపర్వైజర్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

-ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి.

-ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం లో ఆంధ్ర బ్యాంక్ కర్షక సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

## ఏప్రిల్ 25 లోగా అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం అవివాహిత యువకులు దరఖాస్తు చేసుకోవాలి.....

-జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి



ఖమ్మం (సూర్య బ్యూరో): 2025-2026 నియామక సంవత్సరానికి అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం జిల్లాలోని నిరుద్యోగ అవివాహిత యువకులు ఏప్రిల్ 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరిల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్ మెన్ కు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏమైనా రెండు కేటగిరిలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా ఐటిఐ, డిప్లొమా, ఎన్ సి సి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు %ఇఇ.ఱశీఱఅఅ౯ఱఖుఖుతీఎ.అఒ.అఅ% సందర్శించి తమ పేర్లను ఏప్రిల్ 25 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్ సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చని, అప్డేట్స్ కొరకు వెబ్ సైట్, అభ్యర్థులు వారి ఈ- మెయిల్ ఐడిని పరిశీలించాలని, మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు సికింద్రాబాద్ లోని రిక్రూట్మెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040-27740205లో సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు......

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

-యవ్వనంలో అందుబాటులో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

-బొమ్మ విద్యాసంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్








ఖమ్మం (సూర్య బ్యూరో): నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపిఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండ ంగ్ కాన్సెప్ట్ పై అవగాహన పెంచుకోవాలని, ప్రతి రోజు కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకొని వస్తుందని అన్నారు. మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

## -నివాళులర్పించిన అధ్యక్షులు మంగీలాల్,మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు

## -జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త. -వేల్పుల నరసింహారావు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను మండల కేంద్రం నవోదయ కాంప్లెక్స్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు హాజరై జ్యోతిబాపూలే చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేల్పుల మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొలగించిన, గొప్ప భారతీయ ఆలోచనపరుడని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే రచయిత,తత్వవేత్త, సామాజిక కార్యకర్త ,కుల వ్యతిరేక సంఘసంస్కర్త పేరు గడిచారని



తెలిపారు. మహాత్మ పూలే మహిళ విద్యకు పాటుపడి మహిళలకు చదువుకునే హక్కును కల్పిం చారని అన్నారు. సాంఘిక అసమాన తలను దూరం చేస్తూ మనుష లంతా ఒక్కటే అని తెలిపేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు,నర్వనేని పుల్లారావు,లచ్చు నాయక్,మోదుగ రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, రామిశెట్టి నాగేశ్వరరావు, ముత్తినేని గోపి, షఫీ, మిరియాల కిరణ్ కుమార్, దాసరి నాగయ్య, పురస్తాపురపు శ్రీను, గార్లపాటి నరసింహా రావు, చాకలి ఎస్సీ సాధన సమితి జనరల్ సెక్రటరీ ముదిగొండ వెంకటపయ్య, కృష్ణ, మాదుగుల నాగరాజు, మాధవరావు, కత్తి గోపి, వెంకటేష్, మల్కం వీరభద్రం, పత్తిపాటి మోహన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజాదారణ పొందుతున్నాయి

## -మండలంలో విస్తృతంగా పర్యటించి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

## -సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మెండుగా ప్రజాదారణ పొందుతు న్నాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఆయన పెంట్లం, రాజాపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రాజాపురం గ్రామంలో గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో గ్రామంలోని మొండి యశోద ఇంటిలో సన్న బియ్యంతో తయారు చేసిన వంటలను ఆయన లబ్ధిదారుడి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పెంట్లం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి నర్సరీలో పెంచిన ములగ మొక్కలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ బిస్కెట్లు ప్యాకె ట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి





జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ గురించి అవగాహన కల్పించాలని, ఇన్సూరెన్స్ లేని వారికి బ్యాంకు సిబ్బందితో కలిసి ఇన్సూరెన్స్ చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ములగ సాగు ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షబ్నా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, యువజన అధ క్షులు వేముల నరేష్ బాబు, గుంపెన సొసైటీ పాలకమండలి, సిబ్బంది, నాయకులు కట్టా శివ, నేరెళ్ల లాలయ్య, రైతులు, పాల్గొన్నారు.

---

# వంట గ్యాస్ ధర పెంపుపై కన్నెర్రజేసి సిపిఐ పార్టీ శ్రేణులు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** వంట గ్యాస్ ధర పెంపుపై బిజెపి కేంద్ర ప్రభుత్వంపై సిపిఐ పార్టీ శ్రేణులు కన్నెర్రజెసి పాత బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సామాన్యులు వాడుకునే గ్యాస్ బండ ధర పెంపుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే. సారయ్య మాట్లాడుతూ వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం దుర్మార్గమని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఇల్లందు పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ పై రూ 50లు పెంచి పేద మధ్యతరగతి కుటుంబాలపై పెను భారం వేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ బిజెపి ప్రభుత్వం గ్యాస్ ,డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై భారం మోపడం సరైన పద్ధతి




కాదని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని విమర్శించారు .ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు రుణాలను వేలకోట్లలో మాఫీ చేస్తూ పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువులపై ధరలు పెంచడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల కాలంలో వంట గ్యాస్ ధరలు అనేకమార్లు పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, ఇల్లందు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీను, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు బొప్పి శెట్టి సత్యనారాయణ, తంద్ర లక్ష్మీనారాయణ , మంచాల వెంకన్న, కే .నగేష్, బో ల్లి కొమరయ్య, సాంబమూర్తి, రాందాస్, ఎస్కే వలి, ఉమర్, నెల్లి కొమరయ్య, యాదగిరి, రాఘవేంద్రరావు, సుశీల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం

## -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కొత్వాల తో పాటు గ్రామస్తులు సన్నబియ్యం లబ్దిదారుని ఇంటిలో సహా పంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం భేషుగ్గా ఉందని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు సన్మానించారు. తమకు అతిధ్యమిచ్చిన కామాచారి దంపతులను కొత్వాల శాలువా పూల దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్ టి ఏ మెంబర్ బాదర్ల జోషి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వశాంతిలో పూలే జయంతి వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** దీన జనుల సముద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా త్మ జ్యోతిరావు పూలె 198వ జయంతి వేడుకలను సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాల యంలో జరిగిన పూలే జయంతి కార్యక్ర మంలో నిర్వాహకులతో పాటు పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం పూలే చిత్రపటం వద్ద పుష్పాలను ఉంచి నివాళి ఘటించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసారని సృజన నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కొరకు విద్యా సంస్థలను,వితంతువుల సంక్షేమం కొరకు ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసిన త్యాగధనుడు పూలే అని పేర్కొన్నారు .కార్యక్రమంలో మధుసూదన రాజు, పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# వివాహ ప్రధాన వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలం పల్లి గ్రామానికి చెం దిన గోదా లక్ష్మణ రావు కృష్ణకుమారి దంపతుల కుమార్తె సుప్రియ వివాహ ప్రధాన వేడుకకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. పెనుబల్లి మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ మండల నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఇతర నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర నూతన వధువు సుప్రియను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, వంగ గిరిజాపతి, బొర్రా వెంకటేశ్వర్లు, చింత అనిల్, బండి వెంకటేశ్వర్లు, కృష్ణారావు, కోటగిరి రవిబాబు, చీపు కృష్ణారావు, మల్లెల శ్రీనివాసరావు, మల్లెల సతీష్, రాంబాబు, బజ్జీల గోపికృష్ణ, చీఫ్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



# పౌష్టికాహారంపై అవగాహన!

## -పోషణ లోపాన్ని నివారిద్దాం, -గోవింద్రా రాల సెక్టార్ సూపర్వైజర్ లలితమ్మ,

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్..**

తెలంగాణరాష్ట్రం లో ప్రతిష్టాత్మంగా తలపెట్టిన గర్భిణీలకు బాలింతలకు పోషక విలువలను ఆదిలోనే అందించి పుట్టే బిడ్డకు మంది పోషకాలతో, కూడిన ఆహారం పెడితే బలమైన ఆరోగ్యంగా ఉంటారని గోవింద్రాల సెక్టర్ సూపర్వైజర్ లలితమ్మ అన్నారు గోవింద్రాల అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోషక ఆహారాలలో భాగంగా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆదిలోనే గర్భణీలు సేకరించి నచో మంచి ఆరోగ్యాన్ని పొందుతారు పుట్టే బిడ్డ బలంగాను దృఢంగాను ఉంటుందని తల్లిపాలు ఎంతో బలమైనవి అని పోషక విలువలు ఆహార పదార్థాలు



తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ఉపయోగించే విధంగా వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని షుగరు గ్యాస్ క్యాన్సర్ ఉంటే ప్రాణాంతక వ్యాధులు రాకుండా చిరుధాన్యాల్లో సైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలకు వాటి అవశ్యకత గురించి తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం లింగ నాయక్. సత్యం వీరన్న నాగేశ్వరరావు. అంగన్వాడీ టీచర్లు చంద్రకళ భాగ్యమ్మ కమల జ్యోతి ఝాన్సీ ఉష లక్ష్మి . ఆశా బుజ్జి. గర్భిణీలు బాలింతలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గడువును పొడిగించాలి

## -అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించాలని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ కోరారు, రాజవ్ యువ వికాసం దరఖాస్తు తేదీని పొడిగించాలని, ఎందుకంటే, ఉగాది రంజాన్ పండుగ సెలవులు, శ్రీరామనవమికి ఎమ్మార్వోలు, పర్యవేక్షణకు వెళ్లడం, వరుసగా శనివారం ఆదివారం జయంతి సందర్భంగా మూడు రోజులు సెలవులు రావడం జరిగింది. క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు సరైన సమయానికి అందకపోవడం వలన చాలామంది నిరుద్యోగులు, దరఖాస్తు చేసుకో లేదని. కావున ప్రభుత్వం ఆలోచించి, తేదీని పొడిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మోహన్ రావు, ఉపేందర్, లోకేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## -భారతీయ జనతా పార్టీ గోలిమధుసూదన్ రెడ్డి డిమాండ్



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కొనిజర్ల వైరా ఎన్కూర్ మండలాల్లో రైతులు పండించిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ రాష్ట్ర నాయకులు చిలుకూరు రమేష్ పరిశీలించారు ఈ సందర్భంగా మొక్కజొన్న వరి సాగు చేసిన రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్న వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ద్వారా పంటలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడంలో విఫలమైందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ రైతు భరోసా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని అవి నేటికీ అమలు కాలేదని అన్నారు కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు వరి ధాన్యానికి కేంద్ర ప్రభుత్వమే ధర చెల్లిస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు అకాల వర్షాల వల్ల పంటలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మొక్కజొన్న విత్తన కంపెనీలకు మొక్కజొన్నలు ఆరబోసుకునేందుకు షెడ్లను కేటాయించారని వాటిని వెంటనే తొలగించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ రాష్ట్ర నాయకులు చిలుకూరు రమేష్ బిజెపి నాయకులు వెంకటకృష్ణ కిసాన్ మోర్చా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



# విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే

## -సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం




**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

అణగారిన వర్గాల కోసం విద్యను ఆయుధంగా మ లచిన సామాజిక ఉద్యమ నేత పూలే అని, దోపిడీ రహిత సమాజం కోసం జీవితాంతం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పార్టీ జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాటాడుతూ మనువాదం, సామాజిక దురాచారాలకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా సంస్కరణ ఉద్యమానికి పూలే శ్రీకారం చుట్టారని, స్త్రీ అభివృద్ధి సమాజ అభివృద్ధిగా భావించి స్త్రీ విద్య ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మహిళల విద్య కోసం 1948లో పాఠశాల స్థాపించి తన ఇంటి నుండి సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపించారని అన్నారు. సత్యశోధన సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని, వితంతువు వివాహాలు ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్తగా పూలే అన్నారు. ఆనాడే పూలే ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పని కోసం, ఆదివారం సెలవు దినం ప్రకటించాలని ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. మతోన్మాదం రెచ్చగొట్టే బిజెపి ప్రయత్నాలను తిప్పి కొట్టడమే పూలేకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, నాయకులు హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటి, కొత్త సీతారామయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలి

## -తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

జ్యోతిబా పూలే ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని బోనకల్ తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక బోనకల్ తహశీల్ కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతర పోరాడిన గొప్ప మహానీయుడని పూలే అని పేర్కొన్నారు. సామాజిక అసమానతలపై పోరాడిన వారిలో అగ్రగన్యుడని, చదువు ద్వారానే సమాజంలో అంటరానితనం రూపుమాపగలమని కృషి చేసిన మహనీయుడని, మహిళల హక్కులు,గౌరవం, ఉపాధి కోసం పోరాడిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. అంటరానితనం, కుల సమస్యపై పోరాటాల్లో పూలే స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని సూచించారు. స్త్రీ విద్య, సమాజిక న్యాయం కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ మైథిలి, సర్వేయర్ కృష్ణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్, కార్యాలయ సిబ్బంది నాగార్జున రెడ్డి, నంద్రు కోటేశ్వరి, రంజిత, శిరీష, మల్సూర్, సైదా, విష్ణు పాల్గొన్నారు

# భద్రాద్రి ముత్యాల తలంబ్రాల పంపిణీ



**మధిర, సూర్య మేజర్ న్యూస్**

భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను తెలంగాణ ఆర్టీసీ కార్గో ద్వారా మందస్తుగా 151 రూపాయలు చెల్లించి బుకింగ్ చేసుకున్న భక్తులకు శుక్రవారం మధిర డిపో మేనేజర్ డి. శంకర్రావు వారి వారి ఇంటి వద్దకు వెళ్లి తలంబ్రాల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవి రావు ,బివి రావు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.ఆర్.రెడ్డి మధిర కార్గో ఎగ్జిక్యూటివ్ ఉపేందర్ మరియు డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు



కల్లూరు ఏప్రిల్11(సూర్య న్యూస్): కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 197వ జన్మదిన వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజాదేవి మాట్లాడుతూ మహాత్మా పూలే లాంటి వ్యక్తుల గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ పూలే లాంటి మహనీయులని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతోటి పుల్లయ్య మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆ రోజుల్లోనే పూలే చేసినటువంటి కార్యక్రమాలు మనందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ప్రముఖ న్యాయవాది పెద్ద బోయిన రామ నరసింహారావు మాట్లాడుతూ పూలే , ??4బీ?? నరసింహారావు, యాస శ్రీకాంత్, ఎనుముల రాము, రాజబోయిన శ్రీను , పెద్దబోయిన శ్రీను, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి రాయి. నాగేశ్వరరావు, తిప్పారెడ్డి రామనరసింహారావు, ఆముదాల శ్రీను ,మూకర విజయరావ్, నాగిరెడ్డి,బొల్లం రామారావు,బైర్ల కాంతారావు,పొన్నూరు వెంకటేశ్వరావు, లాల్ సింగ్, ఆరిఫ్, బొల్లం ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**- పూలమాలవేసి నివాళులు అర్పించిన మట్ట రాగమయి.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: శుక్రవారం నాడు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆ మహనీ యుడికి పూలమాల వేసి నివాళులు అర్పించినరు . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మదీనా టీ ప్యాలెస్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఖమ్మం నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో గల మదీనా టీ ప్యాలెస్ అధినేత షేక్ సలీం ఆధ్వర్యం లో మదీనా ఫ్రెండ్స్ ప్రజలకు ఉచిత మజ్జిగ ను పంపిణీ చూసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మదీనా టీ ప్యాలెస్ అధినేత సలీం బాయ్ మాట్లాడుతూ,కరోనా కష్ట సమయం లో కూడా చాలా మంది పేద ప్రజలకు ఉచిత భోజనాలు కూడా అందించా మని,తమ వంతు భాధ్యత గా మానవ సేవయే మాధవ సేవగా భావించి గత కొంత కాలంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మట్టా దుర్గారెడ్డి, సుధాకర్,,కుమార్ వెంకట రమణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచే గురువమ్మ జాతరకు భారిగా తరలిరానున్న భక్తజనం....

**-గురువమ్మ తల్లి జాతర నేటి నుంచి ప్రారంభం...**

**-గురవమ్మ తల్లి జాతరను మహోత్సవాన్ని ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది....**





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి)ఏప్రిల్ 12)జిల్లాలోని సింగరేణి మండలలోని పేరేపల్లి గ్రామంలో కొలువైన (సర్వయ). మహిళల ఆరాధ్య దైవంగా పిలువబడే గురువమ్మ తల్లి జాతర నేటి నుంచి 12న ప్రారంభంమై ఈ మహోత్సవాన్ని నిర్వహించ ేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గురువమ్మ తల్లి కల్యాణాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ మాసం పౌర్ణమి గడియల్లో నిర్వహిస్తారు.

శనివారం నుండి ఆరు రోజుల పాటు జరిగే గురువమ్మ తల్లి మహోత్సవాల్లో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇల్లెందు,ఖమ్మం నల్లగొండ జిల్లాల నలుమూలలతో వరంగల్ జిల్లా నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కొలిచిన మహిళలకు కోర్కెలు తీర్చే తల్లిగా పేరుగాంచిన గురువమ్మ తల్లికి పసుపు కుంకుమల నాడు వేలాది మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**రోజు పూజా కార్యక్రమాల వివరాల ...**

నేటి నుండి 12న నిత్యపూజలు,పసుపు కుంకుమలు,13న జలబిందెలు,14న గురువమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు,15న ఘనంగా అమ్మవారి కల్యాణంతో పాటు అదేరోజు రాత్రి ఊరేగింపు (అమ్మవారి రథోత్సవం)16న పూలకొప్పెర,17న గ్రామ ప్రభలు,18న బోనాల (నైవేద్యాలు)పండుగ జరుగుతాయి దీంతో పాటు మహోత్సవాలు జరగనున్న ఆరు రోజుల్లో ప్రతీరోజు ఉదయం 8 గంటల నుండి.11 గంటల వరకు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయి.

**గురువమ్మ తల్లి జాతర పూర్వ చరిత్ర...**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి తాలూకా గానుగపాడు గ్రామానికి చెందిన నాయినూడు నర్సమ్మ, రాంరెడ్డి దంపతుల నాల్గోవ సంతానం గురువమ్మ.ముగ్గురు కుమార్తెల వివాహం అనంతరం గురువమ్మను సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన సర్విరెడ్డికి (సర్వయ)ఇచ్చి వివాహం చేశారు.వీరికి ఒక కుమార్తె.వ్యవసాయ కుటుంబం.ఉన్నది. ఐతే గురువమ్మ భర్త సర్విరెడ్డి మాదారం గ్రామ కరుణం మాదిరాజు వెంకయ్య అనే భూస్వామి వద్దకు వచ్చి కౌలుకు చేసుకునేందుకు కొంత భూమి ఇవ్వాలని అడిగాడు.కరుణం మాదారంలో భూమి ఖాళీగా లేదు గార్ల మండలం పోచారం గ్రామంలో కొంత ఉందని చెప్పాడు.దీంతో సర్విరెడ్డి సరే అక్కడైనా పర్వాలేదు వ్యవసాయం చేసుకుంటాను అని చెప్పగా కరుణం అతనికి భూమిని కౌలుకు ఇచ్చాడు.

**గురువమ్మపై మనసు పడ్డ కరుణం...**

సర్విరెడ్డి సతీమణి గురువమ్మ మంచి రూపవతి.భర్తతో పాటు అప్పుడప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తూ ఉండేది.ఆ సమయంలో కరుణం దొరవారికి గురు వమ్మపై కన్నుపడింది.తనను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే దురాలోచనతో ఉండేవాడు. ఈ విషయంలో గురువమ్మ సోదరుడు వీరారెడ్డి కూడా కరుణానికి సహకరించేవాడు.ఒకరోజు ఒంటరిగా ఉన్న గురువమ్మను తన కోరిక తీర్చాలని కరుణం అడుగగా ఆమె ఆగ్రహించింది. తనపై అలాంటి చెడు ఆలోచనలు పెట్టుకోవద్దని,తాను తలుచుకుంటే మసైపోతావ్ అంటూ హెచ్చరించింది. ఈ క్రమంలో పోచారం భూమిలో వేసిన జొన్నచేను కోసి కుప్పవేయగా దానికి కాపలాగా రాత్రి పడుకునేందుకు సర్విరెడ్డి వెళ్లాడు.ఆ సమయంలో గురువమ్మ తల్లిగారింటికి వెళ్లింది.గురువమ్మ లొంగలేదనే కక్షతో కరుణం మాదిరాజు వెంకయ్య చేను వద్ద పడుకున్న ఆమె భర్త సర్విరెడ్డిని హత్య చేయించాడు. భర్త మృతి విషయాన్ని తల్లిగారింటి వద్దనున్న గురువమ్మ చాకలి ద్వారా తెలుసుకుంది.తన భర్తను ఖచ్చితంగా కరుణమే చంపించాడని అనుమానం వ్యక్తం చేస్తూ అక్కడ నుండి బయల్దేరి వచ్చింది.

**భర్త దహన సంస్కారాలకు భూమి కరువు...**

గురువమ్మ భర్త సర్విరెడ్డి దహన సంస్కారాలు పూర్తి (శవాన్ని కాల్చివేసేందుకు) చేసేందుకు భూమి కావాలని గ్రామస్తులను గురువమ్మ వేడుకొంది. ఎవరు కూడా తమ భూమిలో శవాన్ని కాల్చివేసేందుకు ముందుకు రాలేదు. ఇదే అదునుగా భావించిన కరుణం గురువమ్మను ఇప్పటికైనా తన కోరికను తీర్చితే భర్త దహన సంస్కారాలకు పూర్తి ఏర్పాట్లు చేపిస్తానని అడిగాడు. అతడి కోరికను నిరాకరించిన గురువమ్మ భర్త శవం పక్కనే రోదిస్తూ కూర్చుంది.ఇంతలో అక్కడకు పేరేపల్లి గ్రామానికి చెందిన ఓ హరిజన వ్యక్తి వచ్చి అమ్మా.నాకు కొంత భూమి ఉంది.నీ భర్తను అక్కడకు తీసుకువచ్చి అందులో దహనం చేయి అని చెప్పగా గురువమ్మ ఒప్పుకుని భర్త శవాన్ని పేరేపల్లి (ప్రస్తుతం గురువమ్మ తల్లి ఉన్న ప్రదేశం)కి తీసుకువెళ్లింది.

**గురువమ్మ తల్లి సతి సహగమనం**

గ్రామస్తులందరిని ఒక దగ్గరకు పిలిపించి భర్తతో పాటు తనను కూడా చితిలో పెట్టి కాల్చి వేయమని (సతి సహగమనం)గురువమ్మ చెప్పింది. పేరేపల్లి గ్రామస్తుల సహకారంతో ఆ ప్రదేశంలో నీళ్లకు,పాలకు, అగ్నికి వేర్వేరుగా గుండాలను ఏర్పాటు చేయించింది. జలాభిషేకం,క్షీరాభిషేకం జరిపిన తర్వాత కూతురు చంద్రమ్మతో పాటు గురువమ్మ భర్త శవంతో అగ్నికి ఆహుతైంది పురాణాలో కాసేపటికి తర్వాత గురువమ్మ మరలా ప్రత్యక్ష మైంది.సోదరుడు వీరారెడ్డి కూడా పేరేపల్లికి రావడంతో జీవితంలో తన మొహం చూపించవద్దని శపించి బండరాయిగా మార్చింది.అనంతరం ముత్తయిదువులకు కుంకుమ బరిణలు అందజేసింది. తాను పతివ్రతగా మిగిలిపోవాలనే ఉద్దేశ్యంతో ఈ పని చేసినట్లు వారితో చెప్పింది.మీకు ఎటువంటి బాధలు, కష్టాలు,ఇబ్బందులు వచ్చినా తనను తలచుకుంటే అండగా ఉంటానని హామీ ఇచ్చింది.తనకు ఇదే ప్రదేశంలో గుడి నిర్మించాలని గ్రామస్తులకు చెప్పడంతో అక్కడ ఆలయాన్ని నిర్మించి ప్రతీ ఏటా గురువమ్మ అమ్మవారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా గ్రామస్థులు జరుపుకుంటూ వస్తున్నారు..

## మేధో జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**-పూలే విజ్ఞానానికి, సమానత్వానికి, న్యాయానికి ప్రతీక**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

భారత సమాజ విప్లవాత్మక మార్గదర్శి, శూద్రాతిశూద్రుల మేధో జ్యోతి, మహిళా శిక్షణ ఉద్యమానికి ఆద్యుడు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి,బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,పూలు చల్లి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ...పూలే విజ్ఞానానికి, సమానత్వానికి, న్యాయానికి ప్రతీక అన్నారు.తన భార్య సావిత్రిబాయితో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించిన పూలే ఆదర్శం అన్నారు. పూలే జీవితమంతా సామాజిక సమానత్వం కోసం పోరాడుతూ జనాన్ని జాగృతి చేశాడని తెలియజేశారు. ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తేనే నిజమైన జయంతి,కుల లింగ ఆధారిత వివక్షలు తొలగిపోయి సమాజం కోసం ఆయన ఆశించిన మార్గంలో



మనం నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా నాయకులు పొట్టపింజర.బాలస్వామి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తోళ్ల సురేష్,బీసీ సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు కాసాని నాగేశ్వరరావు,జెర్రిపోతుల సత్యనారాయణ,రియల్ ఎస్టేట్ లింగస్వామి,షేక్ కాశీం,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు వడ్లమూడి హనుమంతరావు, గుండెపో%శీ%గు శ్రీకాంత్, వెంకటేష్,మాదాస్ ఆదం,రామకృష్ణ, కడియాల నరేష్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 11**



పట్టణం లో మదిర రోడ్డులో గల డి యన్ పీ కన్వెన్షన్ హాల్ నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన నిర్వహించిన మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు

అనంతరం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదర్శ లో మేరకు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ సభ జరుగుతుందని ఆయన అన్నారు. 10 లక్షల మంది తో జరిగే ఈ సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ రాష్ట్రంలో గులాబీ పండగ వలె జరుపుకుంటున్నామని ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు కల్లూరు మండలం నుంచి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కదలిరావాలని వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

తదనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్య కర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజ తోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఉదయం పార్టీ జెండా ఆవిష్కరి ంచాలని, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకు దిశానిర్దేశం చేశారు. వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రచోత్సవ సభకు ఊరూరు నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమానులు తరలి రావాలని తెలిపినారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారి విధానాలను ఎండగట్టే ందుకు కార్యకర్తలు సైనికుల్లా ప్రతీ కార్యకర్త పని చేయాలని అన్నారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఇప్పటి నుండే ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేయకుండా ప్రజాధ నాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శిం చారురుణమాఫీ,రైతు భరోసా పథకాల్లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి గుణపాఠం తప్పదని అన్నారుతెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ పనులు ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని ఎక్కడ విందాంమన్న ఇప్పటికే ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతున్నారని అన్నారు.ఆస్తులు అమ్మడం అప్పుల ం చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని విమర్శించారు.అనంతరం రజత ోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మాజీ యం పీ పీ సభ్యులు బీరవల్లి రఘు, నర్వనేని పెద్ద అంజయ్య లక్కినేని రఘు దేవరపల్లి భాస్కరరావు మేకల కృష్ణ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ బోబోలు లక్ష్మణరావు సింగిశాల ప్రసాద్ కాటమనేని వెంకటేశ్వరరావు కొరకొప్పు ప్రసాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి

**– జ్యోతి రావు పూలే198 వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన**

**-టి.ఎం.హెచ్.డి రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** : మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. నగరంలో వైరా రోడ్ పూలే ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా , సమాజ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అని అన్నారు ఆడపిల్లల చదువుల కోసం ఎన్నో పాఠశాలలు వసతి గృహాలు నెలకొల్పి అనేకమంది విద్యార్థులకు జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అని,సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు అని ఆయన కృషి ఫలితమే ఈరోజు అభివృద్ధి మూలాలుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యలమందల జగదీష్ జన్మదినం సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నాయి బ్రాహ్మణ సంఘ నగర అధ్యక్షుడు జగదీష్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు,సంఘ సభ్యులు, సహచర జర్నలిస్టులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.తొలుత సరిత క్లినిక్ సెంటర్లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగదీష్ పుట్టిన రోజు సందర్భంగా వందనం గ్రామంలోని ఇటీవల కాలంలో మరణించిన మంచికంటి రాములు,నేరడ గ్రామానికి చెందిన శ్రీపతి రాములు,ఖమ్మం నగరంలోని చెరువు బజారుకు చెందిన మేడిపల్లి రాము కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకుల తో పాటు 25 కేజీల బియ్యం అందించారు.ఈ సందర్భంగా మన సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.అనంతరం నగర ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు యూనియన్ నాయకులు,కెమెరామాన్లు,టౌన్ రిపోర్టర్లు,పత్రికా విలేకరులు,ఉద్యమ నాయకులు, దొడ్డి కొమరయ్య సహాయ నిర్మాతలు,అనంతరం రేవతి సెంటర్ లో సాయి, శుభం,గణేష్ యూత్ ఆధ్వర్యంలో,ఖానాపురం రామాలయం నరేష్, నాగేశ్వరరావు,పవన్, దేవిష్ యూత్ ఆధ్వర్యంలో, పాండురంగాపురం వీరేష్ సాయి, రానా, యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయి బ్రాహ్మణ సంఘ కుల పెద్దలు,ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం విద్యుత్కు అంతరాయం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ 11 :** మండల పరిధి పెద్ద కోరుకొండి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ తీగల కింద చెట్లను తొలగిస్తున్న కారణం చేత విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని పెద్ద కోరుకొండి విద్యుత్తు సబ్ స్టేషన్ అధికారి రామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు అందుచేత పెద్ద కోరుకుండి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని రామిరెడ్డి కోరారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరవలేనివి

**-బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరవలేనివి అని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో బీజెపీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణ కు కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణారావు, దుర్గారావు,షేక్ షర్ఫుద్దీన్, మండల నాయ కులు సయ్యదు మోహినుద్దీన్, బాజా రామకృష్ణ,గోపి, నాగచారి ,రమేష్,కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పొట్టిశ్రీరాముల సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ,తోళ్ల సురేష్, లింగస్వామి,షేక్ ఖాసింసాహెబ్,మాదాసు ఆదాం,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలలో ఎదుగుదల

**-అంగన్వాడీలలో పౌషికాహారం ప్రదర్శన...**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 12) సింగరేణిలో పౌష్టికాహారంతోనే పిల్లల శారీరక,మానసిక వికాసం కల్గుతుందని ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్లు గీతాబాయి,రాధ, ఎం.రమణ, మాలతికు మారిలు అన్నారు. పోషణ్ అభియాన్ పక్షోత్సవాలలో భాగంగా గాదెపాడు,గిద్దవారిగూడెం ఈట్యాతండా లోగల అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు పోషకాహారం, 1000 రోజుల ప్రణాళికపై అవగాహన కల్పించారు.ఇంటిలో లభించే ఆహార పదార్థాలతో పౌష్టికాహార వంటకాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన ప్రత్యేక పౌష్టికాహారం అందించాలని సూచించారు.నిర్ణీత సమయంలో గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతకు ముందు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి,లబ్ధిదారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగించిన కాంగ్రెస్...

### -వైరా నియోజకవర్గంలో కేసీఆర్ గ్రూపే ఉంది.
### -బీఆర్ఎస్ రజతోత్సవాల సభకు తరలివెళ్దామా..!?

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 11)తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసగించిందని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ విమర్శించారు.శక్రవారం సింగరేణి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో మదన్‌లాల్ మాట్లాడుతూ ఎన్నికలలో మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించిందన్నారు. రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయకుండానే రైతు మాఫీ చేసినట్లు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. రైతుబంధుతో రైతలకు పెట్టుబడి సాయం చేసిన కేసీఆర్ కు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అదే ఆలోచనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. వైరా నియోజవర్గంలో బీఆర్ఎస్‌లో ఏ గ్రూపు లేదని ఉంది కేసీఆర్ గ్రూపే అని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవాలను పండుగలా జరుపుకుందామన్నారు. ఉద్యమాల గడ్డ వైరా నియోజకవర్గం నుండి ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరుగు బీఆర్ఎస్ అవిర్భావ బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, వైరా నియోజకవర్గ రైతు బంధు మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, నాయకులు తాత వెంకటేశ్వర్లు. జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు,భూక్యా చందునాయక్, పేర్ని వెంకటేశ్వర్లు, దొంకెన రవి, మణికొండ నాగేశ్వరరావు, వీరునాయక్, దారావత్ వికాస్ రాజేష్, జూంకిలాల్,మాజీ మాజీ ఎంపీటీసీ లు జడల వసంత,ధర్మసోత్ శంకర్.మాజీ సర్పంచులు అజ్మీర నాగేశ్వరావు,జర్పల హచ్చు,బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు....

# పౌష్టికాహారం పై అంగన్వాడి కేంద్రంలో అవగాహన

### -పోషణ లోపాన్ని నివారిద్దాం
### -తిరుమలయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





తెలంగాణరాష్ట్రం లో ప్రతిష్టాత్మంగా తలపెట్టిన గర్భిణీలకు బాలింతలకు పోషక విలువలను ఆదిలోనే అందించి పుట్టే బిడ్డకు మంది పోషకాలతో, కూడిన ఆహారం పెడితే బలమైన ఆరోగ్యంగా ఉంటారని తిరుమలయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో అంగన్వాడి ఒకటి,రెండు ,మూడు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఒకటి రెండు కేంద్రాల్లో గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోషక ఆహారాలలో భాగంగా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించాలని తెలియజేశారు .పుట్టే బిడ్డ బలంగాను దృఢంగాను ఉంటుందని,తల్లిపాలు ఎంతో బలమైనవి అని పోషక విలువలు ఆహార పదార్థాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ఉపయోగించే విధంగా వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని, షుగరు గ్యాస్ క్యాన్సర్ ఉంటే ప్రాణాంతక వ్యాధులు రాకుండా చిరుధాన్యాల్లో సైబర్ ఎక్కువగా ఉంటుంది

కాబట్టి ప్రజలకు వాటి అవశ్యకత గురించి తెలియజ ేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్. పి.నాగమణి, అంగన్వాడి టీచర్స్,ఆశా కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇచ్చే సన్నబియ్యం దత్తాత్రేయుడీకి వరం

- దత్తాత్రేయుడే ప్రదాన సూత్రదారి
- ద్విచక్ర వాహనాలపై ఆంధ్రాకు తరలింపు.
- దత్తాత్రేయుడి కింద ఆ నలుగురు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం దారి మళ్ళుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి మండలానికి చెందిన ఓ అక్రమ బియ్యం వ్యాపారి, సత్తుపల్లి మండలంలో నాలుగు నుండి ఆరుగురు వ్యక్తులను అనుచరులుగా నియమించుకుని సన్నబియ్యాన్ని దారి మళ్ళిస్తున్నాడు. గతంలో కేజీ 19 రూపాయలు చెల్లించిన దత్తాత్రేయుడు,సన్నబియ్యానికి రూ.25 నుండి రూ.30 చెల్లిస్తుండటంతో అక్రమ వ్యాపారులు సన్న బియ్యాన్ని తెలంగాణ సరిహద్దు ప్రాంతం గురుభట్ల గూడెం గ్రామానికి తరలించి, డంప్ చేస్తున్నట్లు సమాచారం. శుక్రవారం సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్రమ వ్యాపారులు ద్విచక్ర వాహనాలపై సుమారు 4 క్వింటాళ్ళ బియ్యాన్ని దాటిస్తూ కనిపించారు. ఎవరికి తరలిస్తున్నారు.ఎక్కడి తరలిస్తున్నారని ప్రశ్నిచగా జంకూ,బొంకు లేకుండా దత్తాత్రేయుడుకి తరలిస్తున్నామని చెప్పటం విశేషం.ప్రతి రోజు ఆరుగురు వ్యక్తులు ఉదయం ,మద్యాహ్నం, సాయంత్రం ఒక్కో ద్విచక్ర వాహనంపై 2 క్వింటాళ్ళ చొప్పున్న సుమారు 12 క్వింటాళ్ళ లెక్కన రోజుకు 4 టన్నుల బియ్యాన్ని తరలిస్తున్నారంటే అక్రమ దందా ఏ రకంగా జరుగుతుందో ఇట్టే అర్దం చేసుకోవచ్చు. గతంలో దొడ్డు బియ్యం కావటంతో అక్రమ వ్యాపరం జోరుగ సాగిందని, సన్నబియ్యం పంపిణీతో అక్రమ వ్యాపారం ఆగిపోతుందనుకున్నారు.

కాని సన్నబియ్యాన్ని సైతం అక్రమ వ్యాపారులు దారి మళ్ళించి భారీగానే సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి పేదల రాతలు మార్చాలని చూస్తుంటే, అక్రమ వ్యాపారులు అధిక ధరల ఆశ చూపి పేదల కడుపుకొడుతూ ,వారి కడుపులు నింపుకుం టున్నారు.అక్రమ వ్యాపారుల ఆట కట్టించి పేదలకు అందుతున్న సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# నేడు ముదిగొండలో విద్యుత్ అంతరాయం

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఇండస్ట్రియల్ 3 ఫీడర్ లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది లైన్లో మరమ్మతులు చెట్ల కత్తిరింపు ఉన్నందున ముదిగొండ విద్యుత్తు సబ్ స్టేషన్ ఏఈ యం. శ్రీనివాసరావు విద్యుత్ శాఖ ఓ ప్రకటనలో తెలిపారు. అందుచేత ముదిగొండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

# బహుజన బాంధవుడికి ఘన నివాళి...

### - కూసుమంచిలో ఘనంగా నివాళులర్పించిన పొలిటికల్ లీడర్లు, వివిధ పార్టీల నాయకులు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘన ంగా నిర్వహించారు. పలువురు మండల నాయకులు మాట్లాడు తూ... అణగారిన వర్గాలకు ఆశాదీపంలా సంఘ సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. బాలికల విద్య కోసం 1948 లో పూణేలో మొదటి స్కూల్ ను స్థాపించారన్నారు. కూసుమంచిలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి,రేలా వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఇతరానికి జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ,చెన్నా మోహన్ రావు, భారీ వీరభద్రం, గుండా లింగారెడ్డి, బెల్లంకొండ శరత్,గోవింద యల్లయ్య,పుల్లయ్య, సైదానాయక్, అధికారులు, లీడర్లు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్‌లో విద్యుత్ అంతరాయం

### -కరెంట్ మయింటెన్స్ మద్దులపల్లి , తెల్దారు పల్లి , తల్లంపాడు , పొన్నెకల్లు గ్రామపంచాయతీ మరియు ఇండెస్ట్రియల్.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ఉదయం 08 :00 గం నుండి 11:00 గంటల వరకు 33/11 %ఖు% వరంగల్ క్రాస్ రోడ్ సబ్ స్టేషన్ నందు గల 11కేవీ తల్లంపాడు ఇండస్ట్రియల్ మరియు 11కే వి మద్దులపల్లి లైటింగ్ ఫీడరు లాలో మయింటెన్స్ కలదు, కావున మద్దులపల్లి గ్రామ పంచాయతీ, తెల్దారు పల్లి పంచాయతీ, తల్లంపాడు పంచాయతీ, పొన్నెకల్లు గ్రామపంచాయతీ మరియు ఇండెస్ట్రియల్, లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది ,కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదారులు, వ్యవసాయదారులు గమనించి సహకరించాలని కోరుతున్నాము.

## సామాజిక సమనత్వానికి నిదర్శనం... జ్యోతిరావు పూలే

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య

**ఇల్లందు ,సూర్య( మేజర్ న్యూస్)–** సామాజిక సమనత్వానికి నిదర్శనం జ్యోతిరావు పూలే అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహాత్మ జ్యోతిరావ్ పూలే 198 జయంతి కార్యక్రమాన్ని చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహోన్నత వ్యక్తిత్వం కలిగిన జ్యోతిరావు పూలే ఆలోచనలు నాటి సమాజంలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతులను చేధించి, చదివే అభివృద్ధికి మూలం అని ఆచరణాత్మకంగా నిరూపించిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. నాటి సమాజంలో సామాజిక సమస్యలపై చేసిన పోరాట మార్గమే నేటి సామాజిక సమనత్వానికి నిదర్శనమని జ్యోతిరావు పూలే దంపతుల సేవలను త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జి శేఖర్, టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, పి కృష్ణవేణి, డాక్టర్ పి వెంకటేశ్వర్లు,డాక్టర్ రాకేష్ శ్రీరామ,డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, టి రాజు, బిసరిత, ఎస్ సురేందర్, ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎం రాజు,డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్ ,పి లక్ష్మణరావు, టి యువ కుమార్, పి లక్ష్మణరావు, వై సుజాత పాల్గొన్నారు.

## పాఠశాల వంటగది స్లాబ్ పెచ్చులు పడి వంట మనిషికి గాయాలు




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వంటగది స్లాబ్ పెచ్చులు పడి వంట మనిషికి గాయాలయిన సంఘటన శుక్రవారం జరిగింది. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంట చేస్తుండగా స్లాబ్ కింద మొత్తం పెచ్చులు పడిపోయి వంట మొత్తం చెడిపోయింది. ఎండిఎం వంట మనిషి బందా సరోజకు చేతికి గాయాల య్యాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది. గత ప్రభుత్వ హయాంలో ఈ వంట గదికి మరమ్మతులు చేశారు. పనుల్లో నాణ్యత లోపించడంతో స్లాబ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి.

## అంగన్ వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహణ



**టేకులపల్లి,సూర్య (మేజర్న్యూస్)–** టేకులపల్లి మండలం ఐసిడిఎస్ టేకులపల్లి సెక్టార్ పరిధిలోని బేతంపూడి పంచాయతీ బేతంపూడి స్టేజి తండాలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల ఎనిమిది నుంచి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ఈ నెల 22 వరకు జరగనున్నాయి. అందులో భాగంగా టేకులపల్లి సెక్టార్ సూపర్వైజర్ కె.అనురాధ ఆధ్వర్యంలో బేతంపూడి జీపీ లోని స్టేజతండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ టేకులపల్లి ప్రాజెక్టు అధికారి కే.యం, తారా హాజరయ్యారు.ఈ సందర్భంగా తల్లులకు 1000 రోజులు గురించి, పోషకాలు వున్నా ఆహారం తీసుకోవాలని, తల్లులకు అవగాహన కల్పించారు.అలాగే తల్లులతో చిరు ధాన్యాలతో వంట చేయించడం, అన్నప్రాసన, అక్షర బ్యాసాలు చేయించారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ సుగుణ, లలితకుమారి, అరుణకుమారి, వెంకటనర్సమ్మ, గర్భిలు, బాలింతలు, కిశోర బాలికలు, పిలల్లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: సిడిపిఓ




**అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)–** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, కావున పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ పేర్కొన్నారు. పోషణపక్షంలో భాగంగా మండల పరిధిలోని కొత్త పేరాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే వాటి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. మనకు అందుబాటులో ఉండే, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పోషకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు మరియమ్మ, రమణ, రాజేశ్వరి, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సిపీఎం పార్టీ ఆద్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిపీఎం పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో ఏలూరి భవన్ ఆవరణలో శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ మహిళా విద్యకు, పీడిత తాడిత దీన జనోద్ధరణకు కృషి చేసిన జ్యోతి బా పూలే తన భార్య కు విద్యా భ్యాసం చేయించే క్రమంలో ఉన్నత కులాల వారితో అనేక అగచాట్లు పడ్డారని, ఆయన తోపాటు సావిత్రీ బాయ్ పూలే కూడా అనేక అవమానాలు భరించారని అన్నారు. స్త్రీలు ద్వితీయ శ్రేణి వారని వారికి విద్య అవసరం లేదని అనేక రకాలుగా ఆటంక పరిచినా మొక్కవోని దీక్ష తో కృషీ చేసిన ఘనుడు జ్యోతి బా పూలే అని ఆయనకు ఆనాడే మహాత్మా అనే బిరుదు గాంధీ కంటే ముందే వచ్చిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి అధ్యక్షులు సిరాజ్ అహ్మద్ అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, సర్వన్ కుమార్ పాసి, తాళ్లూరి పద్మ, వజ్జ సురేష్,వీర భద్రం, నాగమణి, వీరయ్య, శ్రీనివాస్, సారయ్య, బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్తార్ పాష స్థూపావిష్కరణ, సభను జయప్రదం చేయండి

### తుపాకుల నాగేశ్వరరావు, ఎండి రాసుద్దీన్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్)–** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్కే ముక్తార్ పాష 2020న సెప్టెంబర్ 24న కరోణ వల్ల అమరుడైనాడని అతని జ్ఞాపకార్థం బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన 55 అడుగుల స్థూపాన్ని ఈనెల 15న ఆవిష్కరించడం జరుగుతుందని తుపాకుల నాగేశ్వరరావు, ఎండి రాసుద్దీన్ తెలిపారు. అనంతరం బయ్యారంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జరిగే స్థూపావిష్కరణకు, ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లందు సిహెచ్‌పిలో, సత్యనారాయణపురంలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. 1990లో మోటార్ వర్కర్స్ యూనియన్ స్థాపించి కోల్ ట్రాన్స్పోర్ట్ లో 8 గంటల పని దినాన్ని అమలు చేయించి సింగరేణిలో అమలవుతున్న హక్కులను కల్పించిన ఘనత పాషన్నదని అన్నారు. ఇల్లందు ప్రాంతంలో సుమారు 17కార్మిక సంఘాలు స్థాపించి వారి హక్కుల కొరకు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. ఈనెల15న కొత్తపేటలో జరుగు స్తూపావిష్కరణకు కార్మికులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు, న్యూడెమోక్రసీ,ఐఎఫ్టీయు నాయకులు మండల వెంకన్న,కొరస రమేష్, జి.వెంకటనరసయ్య, నాగవేణి, ఉపేంద్ర, బాసాని వెంకటేశ్వర్లు, చందా చిన్నలింగం, మోరే వెంకటేశ్వర్లు, బాలు,పి. రమేష్, హుస్సేన్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన “కోనేరు”



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్నబియా కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందజేసిన సందర్భంగా పాల్వంచ మండలం సంగం గ్రామం”స్సీ కాలనీ” లబ్ధిదారులైన ఇంజరపు దాసు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) వారి ఇంటికి వెళ్లి గ్రామస్తులతో కలిసి సన్న బియ్యంతో వండిన భోజనం చేసారు. ఈ సందర్భంగా చిన్ని కి గ్రామ ప్రజలు ఎదుర్కొంట సమస్యలను వివరించారు. ముఖ్యంగా పాల్వంచ నుండి గంగదేవి గొప్ప వరకు బస్సును తిరిగే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామ మహిళలు కోరగా ఆర్టీసీ డిఎం తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, రూ 500 కి గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్ సర్వీసు అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఇదే కాకుండా భవిష్యత్తులో కూడా పేదవాడికి సొంత ఇంటి కళా నెరవేర్చటం,రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ప్రసాద్,షేక్ బడే,మాలోత్ చంద్రు,మునిగంటి వెంకటరమణ, ధనుగూరి వెంకన్న, ఇంకెలాపు వెంకట్రావు,కారుమంచి పిచ్చయ్య, నెలల వెంకట్రావు, ఇంపాల్గొన్నారగేరపు ఇమ్మానుయేల్, నాస్కారి రమేష్, మెంటం రత్నం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, గుగులోత్ కృష్ణ, హరిహరన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో బిజెపి కిసాన్ మోర్చా బృందం పర్యటన




సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ పరిశీలించిన బిజెపి నాయకులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలో బిజెపి కిసాన్ మోర్చా బృందం శుక్రవారం పర్యటించారు.మండల రైతుల సమస్యలు తెలుసుకునేందుకు బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి,కేరళ రాష్ట్ర ఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో జూలూరుపాడు లోని సీతారామ ప్రాజెక్ట్ ఏన్కూర్ రాజీవ్ లింక్ కెనాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం వ్యవసాయాన్ని వర్షాధారంపై ఆధారపడి చేస్తున్నారని, గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాలో మండలాల చెరువులకు ముందుగా నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కెనాల్ ప్రాంతంలో ఉన్న రైతులు తమ వ్యవసాయ భూములు కోల్పోయారని, ఇక్కడి రైతులకు నీళ్లు ఇవ్వకుండా సాగర్ నీళ్లు వస్తున్న కాలువకే మళ్లీ గోదావరి నీళ్లు తరలించడం దుర్మార్గపు చర్యని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మంత్రులు పక్షపాతంగా వ్యవహరించడం సరైంది కాదని,తక్షణమే భద్రాది కొత్తగూడెం జిల్లాలో ఉన్న చెరువులకు కాలువలను ఏర్పాటు చేసి నీళ్లు ఇవ్వాలని తెలిపారు.లేని పక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని,రైతు భరోసా, పంటల బీమా ప్రవేశపెట్టకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టు కుందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మసూదన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,బిజెపి జిల్లా నాయకులు నున్న రమేష్,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, చంద్రశేఖర్, తెల్లం నరసింహారావు, భూక్య రమేష్, నిమ్మటూరి రామారావు,రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 12, ఏప్రిల్ 2025

# రాజీవ్ యువ వికాసం పథకం గడువును పొడిగించాలి

### ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి గడువును పెంచాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా కోరారు.కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్న యువతకు ఆన్లైన్ లొ సాంకేతిక లోపంతో సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందడం లేదని తెలిపారు.రాజీవ్ యో వికాసం పథకానికి ఈనెల 14వ తేదీ తో గడువు ముగియనుండటంతో దరఖాస్తు చేసుకున్న యువత నష్టపోయే అవకాశం ఉందని,రాష్ట్ర ప్రభుత్వం గడువును పెంచాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉండటం వల్ల దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారని పేర్కొన్నారు. నెట్ సెంటర్ కు వెళ్లి ఆన్లైన్ చేస్తే సాంకేతిక లోపాలతో సర్వర్ పనిచేయటం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువత కార్పొరేషన్ ద్వారా ఉపాధి పొందేందుకు దరఖాస్తు చేసుకుంటే నిజమైన లబ్ధిదారులకు రాకుండా నష్టపోయారని గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంలో యువతకు



ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

# పాషన్న స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్



యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు ఎస్కె ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణకు కార్మికులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (ఎం యల్) న్యూడేమోక్రసి మండల కార్యదర్శి అరెం నరేష్ పిలుపునిచ్చారు. శు క్రవారం మండల కేంద్రం లో సభ విజయవంతం కై గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్తార్ పాషన్న నిజాయితీగా పేదప్రజల పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారన్నారు.పాషన్న 2020 సెప్టెంబర్ 24న అమరత్వం పొందారని అన్నారు. పాషన్న స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఏప్రిల్ 15న ఆవిష్కరణ చేయడం జరుగు తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో న్యూడెమెక్రసీ నాయకులు యాసారపువెంకన్న, పర్శికరవి,గడ్డం లాలయ్య, ఈసంకృష్ణన్న, మనాల ఉపెందర్, బానోత్ లాలు, వజ్జ యర్రయ్య, ఈసంసుధాకర్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

### గోడపత్రికలు ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి , బయ్యు అభిమన్యు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బయ్యు అభిమన్యు శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు ఉద్యమాల గడ్డ అయిన ఖమ్మం జిల్లాలో ఈనెల 25,26,27 తేదీలలో జరుగుతాయన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, విద్య కార్పొరేటీకరణ , కాషాయికరణకు వ్యతిరేకంగా , ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం అనునిత్యం పోరాడుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులను నాణ్యమైన భోజనం అందించాలని, కళాశాలలో , యూనివర్సిటీలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ , ఫెలోషిప్ ల సాధనే లక్ష్యంగా పోరాడుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతోందన్నారు . విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయకుండా ఈ పాలక వర్గాలు తుంగలో తొక్కుతున్నాయని , దేశానికి దిక్సూచిగా ఉండే విశ్వవిద్యాలయాలకు సరైన నిధులు కేటాయించకుండా , ఖాళీలను భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయ విద్యను అగమ్యగోచరంగా మార్చివేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యకు తూట్లు పొడుస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయంగా సాగే ఈ విద్యార్థి ఉద్యమ ప్రస్థానంలో ఎంతో మంది విద్యార్థి నాయకులను కోల్పోగా , ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంటున్నామన్నారు. ఇంతటి పోరాట పటిమ , ఉద్యమ స్ఫూర్తిని అనునిత్యం విద్యార్థులలో రగిలిస్తూ , చైతన్య పరుస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘం యొక్క రాష్ట్ర 5వ మహాసభలను విద్యార్థులు ,మేధావులు , ఉపాధ్యాయులు వేల సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేందర్, సుధీర్, ప్రశాంత్ ,నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత

### ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకాల్లో చోటు

### విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచనలతో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ విలేకరులతో సమావేశమయ్యారు. మండల వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం, నూతన రేషన్ కార్డులు జారీ ఇతర సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో జర్నలిస్టులను ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.ఇచ్చిన హామీని అమలుచేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి జర్నలిస్టుల పాత్ర కీలకమని మంగీలాల్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు), మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లచ్చు నాయక్,వేల్పుల నరసింహారావు, ముత్తినేని గోపి, వంకోడోత్ సేవ్య పాల్గొన్నారు.

# మాస్‌లైన్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్) –** పెంచిన గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలను నిరశిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సిపిఎంఎల్ మాస్‌లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్న తరుణంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి భారత ప్రజలపై మోయలేని భారము మోపుటం దుర్మార్గమన్నారు. 2014 నుండి ఈనాటి వరకు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఇబ్బడిముబ్బడిగా పెరిగాయని పెరిగిన ధరల వల్ల భారత ప్రజానీకం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవటం జరుగుతుందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, మండల కార్యదర్శి కుంజ అర్జున్ రావు, ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్రీనివాస్, మహేశ్వరావు, పొదిలి వెంకటేశ్వరరావు, పాయం పోతురాజు, కంగాల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన స్పెషల్ ఆఫీసర్



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో 2025 –26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టాల్సిన పనులకు పై మండల స్థాయి అధికారులతో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు సమీక్ష సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా మండలంలో రూ 22 లక్షల 40 వేల తో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్యం పై దృష్టి సారించి వాటికి 50 శాతం నిధులు కేటాయిస్తున్నట్లుగా తెలిపారు. ఎక్కడైతే ఇళ్లకు మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ లేనిచోట్ల ఈ నిధులను పెద్ద మొత్తంలో వెచ్చించాలని స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ దానికి సంబంధించిన జిరాక్స్ కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈనెల 14 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ,ఎంపీ ఓ ఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు జ్యోతిబాఫూలే

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జీతేష్ వి పాటిల్,ఐటీడీఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తో కలిసి పూలే చిత్ర పటానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చందా.సంతోష్, చక్రవర్తి,ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్ , బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు యూనిఫామ్ క్లాత్ పంపిణీ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని పాఠశాలలకు యూనిఫామ్ క్లాత్ లను మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు ఉచిత యూనిఫాం క్లాత్స్ ఇవ్వటం జరిగిందని ఈ క్లాత్ లను 2025 -26 సంవత్సరానికి జూన్ ఒకటో తారీకు వరకు యూనిఫామ్ స్టిచ్చింగ్ చేసి పిల్లలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జోగా రవి, ఎంపీపీ ఎస్ టేకులపల్లి హెచ్ఎం వెంకయ్య, ఎం ఆర్ సి స్టాఫ్ భాస్కరరావు, సంధ్యారాణి, గోపాలరావు, సిఆర్పీలు నాగేశ్వరరావు, రవి, భాస్కర్, చంద్రరావు, అబ్బయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప స్ఫూర్తిదాత అని అన్నారు. బహుజనుల కోసం స్వయంగా పాఠశాల స్థాపించి తమ అర్ధాంగితో విద్యను అందించిన గొప్ప మేధావి అన్నారు. పూలే ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏ ఏపీ ఎంకే రాష్ట్ర అధ్యక్షులు మెంతిన ప్రభాకర్, నాయకులు బొమ్మెర రమేష్ బాబు, కళాకారుల జిల్లా నాయకులు బొమ్మెర జగన్, గిప్ప జిల్లా నాయకులు రవి, బొమ్మెర సహస్ర, గోశిక సుష్మ, మేకల రజిని తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుంది

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామంలోని సన్నబియ్యం లబ్ధిదారులు కుంచం మురళి, రమాదేవి దంపతుల ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే భేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.

# విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతి

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన జక్కిడి శివ చరణ్ రెడ్డి, చీకటి కార్తీక్, ఆళ్ళ మురళి



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతి లభిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.

# పీవీకే 5లో ఐఎన్‌టీయుసి గేట్ మీటింగ్





హాజరైన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5మైన్‌లో ఐఎన్‌టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అధ్యక్షతన పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్కు ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి లో కొత్త మైన్స్ రాకుండా కె సి ర్ ప్రభుత్వం అడ్డుకున్నదన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీకే 7 ఓసి, ఎల్లందులోని పూసపెల్లి ఓసి కి పర్మిషన్ తీసుకు రావడం జరిగినదని తెలిపారు. కార్మిక సమస్యలను పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఐఎన్‌టీయుసి యూనియన్ విజ్ఞప్తి మేరకు పెండింగ్ లో వున్న డిపెండెంట్‌ల వయసును 35 సంవత్సరాలనుండి 40సంవత్సరాలకు పెంచడం జరిగినదన్నారు. సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలను పెంచడానికి 33%జి ఓను తీసుకు రావడం జరిగినదని, ఈ జిఓ ద్వారా అనేక మంది మహిళలు ఉగ్యోగాలు పొందడం జరిగిందన్నారు.అదే విధంగా 33%లాభాల వాటాను కార్మికులకు పంచడమే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు రూ 5వేలు ఇప్పించడం జరిగిందన్నారు. సింగరేణిలో పెండింగ్ లో వున్న పేర్ల మార్పిడి, సొంటింటీ కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు యాజమాన్యమే చెల్లించడం తదితర సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామని కార్మికులకు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ పీవీకే 5లో ఏర్పడ్డ ప్రొమోషన్స్ ఖాళీలను కాలయాపన చేయకుండా త్వరగా భర్తీ చేయాలనీ కోరారు. వీకే ఓసీ పర్మిషన్ వచ్చింది కాబట్టి కేజీఎం ఏరియాలో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5లో వున్న సీనియర్ కార్మికులతో భర్తీ చేసి బేసిక్ ప్రొడక్షన్ ఇవ్వాలని, అదే విధంగా కేజీఎం ఏరియా,లో ఓసి, డిపార్టెంట్‌లో ఏర్పడ్డ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ ఖాళీలను, కార్పొరేట్ లో మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్ లో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5టెక్నీషియన్స్ తో భర్తీ చేయాలనీ,కార్మికులకు డ్యూటీలో దెబ్బలు తగిలితే రిపోర్ట్ రాసి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో అనేక మంది కార్మికులు ఐ ఎన్ టీ యు సి లో చేరడం జరిగినది. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహా రెడ్డి, త్యాగరాజన్, వికాస్ కుమార్,ఆల్ బర్ట్, భీముడు, ఎస్ కె గౌస్,కాల్వ నాగభూషణం, బూటుక రాజేశ్వర్ రావు, సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య, పోశం శ్రీను,జీడుల రాజేశ్వర్ రావు,కె జి శ్రీనివాస్, సైమన్, కల్వల శ్రీనివాస్, ఎం.కనకారావు, నాగార్జున, జి. నవీన్, సాయి ప్రసాద్,పిట్ సెక్రటరీలు సత్తార్,మోహన్ రెడ్డి,నటరాజ్, చెనిగరపు కుమార్, లెనిన్,వల్లాల సంబమూర్తి, రామ్మోహన్ రావు,వై. శంకర్, ఘన్ శ్యామ్,బి సీతారాం, వీరన్న, భాను, సిల్ వెరీ. రామస్వామి,వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, సిల్ వెరీ వెంకటేష్, కృష్ణమూర్తి, మధుసూదన్, కాసార్ల సమ్మయ్య, ప్రభాకర్, నర్సింగ రావు, రాజేష్ చారి, వెంకటస్వామి,శ్రీరామ్,పప్పుల వినయ్, రాంబాబు, రాజ్ కిరణ్, నరేష్, ప్రశాంత్, వినయ్, సంతోష్,తీగల. శ్రీనివాస్, రోహిత్,శివకుమార్, రఘురామ్, పవన్ కుమార్ ఎండీ. జమీర్ ఖాన్, అభిషేకం, సకినాల రవి, అప్పలరాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ క్లాత్‌లను టైలర్స్‌కు అందజేసిన అధికారులు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- మండల విద్యా వనరుల కేంద్రం, పాల్వంచ లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు మొదటి విడత యూనిఫామ్ క్లాత్ పంపిణీ పాల్వంచ మండల ఎంపీడీవో కే విజయభాస్కర్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు టైలర్స్ కు అందజేశారు. పాల్వంచ మండలంలో 79 ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు యూనిఫాం క్లాత్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంఈఓ మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి కల యూనిఫామ్ డ్రెస్సులను కుట్టి ఆయా పాఠశాలకు త్వరగా అందజేయాలని టైలర్లు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం ఎంఐఎస్ శ్రావణి ,సిసిఓ రాజశేఖర్ , సిఆర్పిలు శ్రీనివాస్ , చందర్‌లాల్, కిషన్, గంగరాజు, ప్రభాకర్ టీచర్లు ఎం వెంకటేశ్వర్లు, జె పూర్ణచంద్ర రావు, ఎన్ శ్రీనివాస్ రావు, డి శ్రీనివాస్ రావు తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లీడర్లు రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు





పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో కళాశాల వార్షికోత్సవ వేడుకలు, ఫేర్ వెల్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాటలు,వ్యాస రచన పోటీలు, డాన్సులతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి .పద్మ పాల్గొని విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి విద్యను చదవాలో ఏవిధంగా జీవితం లో స్థిర పడాలో సలహాలు సూచనలు ఇచ్చారు. .కళాశాల ప్రిన్సిపాల్ డా.బి ఝాన్సీ రాణి వైస్ ప్రిన్సిపాల్ యు.జ్వలిత అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .బోయిన ఝాన్సి రాణి మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వారి సందేశాన్ని వివరించారు. అకడమిక్ లో మంచి మార్కులు పొందిన 3 ఎం జెడ్ సి జె .పద్మావతి సిల్వర్ మెడల్ తో మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన బి . మాలతి ప్రదానం చేశారు. కాలేజ్ ఆల్రౌండర్ గా 3 బి.కామ్ (జ ) ఏ అలేఖ్య నీ మెమొంటో తో సత్కరించారు. పాటలు, ఎస్సై రైటింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కంపీటీ షన్ మొదలైన వాటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యాపకులు అందరు,విద్యార్థులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# రాజీవ్ యువ వికాసం అవగాహన సదస్సు

### పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి..



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డి ఓ డబ్ల్యు.సిపిఓ సంజీవరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ యువ వికాసం పథకం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషీ,ఎస్సి ,ఎస్టి ,బిసి, ముస్లిం మైనారిటీ జిల్లా, మండల ముఖ్య నాయకులు,ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఉర్దూఘర్ సెక్రెటరీ షరీఫ్, తాజుద్దీన్, షమీఉద్దీన్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, యాకుబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# మండలాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించాలి



**మాల మహానాడు జిల్లా కార్యదర్శి పరమ ప్రభాకర్**

**అళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** భారతరత్న రాజ్యాంగ నిర్మాత అన్నివర్గాల ప్రజలకు ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలాల్లో విరివిరిగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పరమ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ ఆదేశాల మేరకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం పౌరులకు, సమాన హక్కులను కల్పించి, దేశ సార్వభౌమాధికారాన్ని ఆయా దేశాల ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమేనని కొనియాడారు. ఏప్రిల్ 14న జరిగే జయంతి వేడుకలకు, కుల మతాలకతీతంగా, రాజకీయ పార్టీలకతీతంగా వేడుకలు నిర్వహించాలన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మున్ముందు భావితరాల ప్రజలకు వారు చూపిన మార్గాన్ని అనుసరించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు . మాలల ఆత్మ గౌరవాలను అభ్యున్నతికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కరేనని గుర్తు చేశారు. కొందరు విజ్ఞత కలిగిన పెద్దలు సైతం అంబేద్కర్ పేరును, ఆయన రచించిన రాజ్యాంగాన్ని సమాధి చేయాలని కుయుక్తులు పన్నడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, సరైంది కాదన్నారు ఎస్సీవర్గీకరణకు పార్లమెంట్లోని ఆమోదించడం పట్ల మాలలపై జరిగే కుట్రలో భాగమేనని ఇది భారతదేశానికి సిగ్గుచేటని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా సోమవారం14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలాల్లో ఘనంగా నిర్వహించేందుకు అంబేద్కర్ వారసులుగా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... లక్ష్మీదేవి పల్లి ఎస్.ఐ.జి. రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా ఒకరు, పాల్వంచ్ టౌన్ ఎస్.ఐ.డి. రాఘవయ్య వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై విజయతనిఖీ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తు వ్యాపార సామానుల వల్ల పాదచారులకు ఇబ్బంది కలిగించగా, వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి జరిమానా విధించారు.

# రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు

**నత్తనడకన నడుస్తున్న అభివృద్ధి పనులు**

**సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై శ్రీనివాసరెడ్డి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** అమృత్ భారత్ పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయించారని సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తగూడెం, ఖమ్మం, మధిర రైల్వే స్టేషన్లు అభివృద్ధికి డబ్బులు కేటాయించి పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. కానీ అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తూ ఉన్నాయన్నారు. భద్రాచలం రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ 22 కోట్ల కేటాయించారన్నారు. కానీ పనులు నత్తనడకన నడుస్తున్నాయి కనీసం సగం కూడా సగభాగం కూడా పనులు పూర్తికాలేదన్నారు. ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పెడుతూ ఉన్నారన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై రైల్వే శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి దృష్టి సారించి తక్షణం ఈ పనులు పూరి చేసి ప్రజలకు రైల్వే స్టేషన్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఇప్పటికే అనేకసార్లు రైల్వే శాఖ అధికారులకు, కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర రైల్వే శాఖ మినిస్టర్ శ్రీ అశ్విని వైష్ణవకు లేఖలు వ్రాయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తక్షణమే మన కొత్తగూడెం రైల్వే స్టేషన్ తో పాటుగా ఖమ్మం ,మదిర రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి రైల్వే శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.అట్లాగే కొవ్వూరు రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని భద్రాచలం రోడ్డు కొత్తగూడెంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కేంద్రరైల్వే శాఖ మినిస్టర్ కు విన్నవిస్తున్నానన్నారు.

# నిరంతరం విద్యుత్ సరఫరా చేసిన రాజ్ కుమార్‌కు సన్మానం

**పరీక్షల సమయలో విద్యుత్ అంతరాయం కలగలేదు : గుండా శ్రీనివాస్**



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) –** పరీక్షలు సమయంలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేయడం హర్షనీయమని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖకు సంబంధించిన రాజు కుమారును పట్టు శాలవతో సత్కరించిన అనంతరం మాట్లాడారు.సింగరేణి హైస్కూల్, జూనియర్ కాలేజీకి పరీక్షల సమయంలో బ్రేక్‌డౌన్‌లు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసినందుకు రాజీవ్ కుమార్‌ను అభినందించారు. పరీక్షలు సమయంలో విద్యార్థులకు ఎలాంటి చిన్న అంతరాయం ఏర్పడిన చదువుకునేందుకు ఇబ్బందులు పడుతుండే వారన్నారు. అలాంటిది విద్యుత్ శాఖకు చెందిన అధికారి రాజ్ కుమార్ విద్యుత్ ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించారన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** బిజెపి ఆధ్వర్యంలో కొత్తగూడెం గాంధీ కాలనీ లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్నిపిఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక బుద్ధుడు-మహాత్మ జ్యోతిరావు పూలే, ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పనివర్తన ఉద్యమాలకు బలమైన పునాది వేసిన ప్రముఖ గొప్ప వ్యక్తులలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆ ని జగమెరిగిన సత్యమన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు అయినా గోవిందరావు పూలే చిమ్నా బాయ్ దంపతులకు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఏప్రిల్ 11- 1827 సంవత్సరంలో జ్యోతిరావు పూలే జన్మించారు. పూలేకి చిన్నప్పటినుండి ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే అభిమానం ఎక్కువ. అందువల్ల శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయటం మూలంగా పూలే లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ఉండేవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కొదమ సింహం పాండురంగ చార్యులు, అసెంబ్లీ కన్వీనర్ టీ. నరేంద్రబాబు, బైరి నిర్మలా, మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, గొడుగు శ్రీధర్ యాదవ్, జతంగి కృష్ణ , గూగు లోత్ శీను,రాజేష్ నాయక్, మోహన్ రావు గౌడ్, పెర బోయిన నరసింహా ముదిరాజ్, మీసాల దుర్గారావు, బలగం శ్రీధర్, మహిళ పట్టణ అధ్యక్షులు విజయ, రమాదేవి, కూరపాటి రామారావు, మహాలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా పూలే వేడుకలు



**కొత్తగూడెంసూర్య, (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ"జ్యోతిరావు పూలే అన్యాయాన్ని ఎదిరించిన ధీరుడు, సమానత్వానికి మార్గదర్శి."ఆయన సమాజంలో ఉన్న అసమానతలను ప్రశ్నించి, శ్రమజీవుల హక్కులకు పోరాడారన్నారు. విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలనే మహత్తర సంకల్పంతో తొలి బాలికా పాఠశాలను స్థాపించిన సంస్కర్త."ఆయన సతీమణి సావిత్రిబాయిని తొలి టీచరుగా తయారుచేసిన ఘనత ఆయనదే. ఇటువంటి మహనీయుల జయంతిని చేసుకోవటం వారి అదృష్టం అని తెలిపి ఘనంగా నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు జె గోపికృష్ణ, జనరల్ సెక్రెటరీ భాగం మాధవరావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు అడపాల పార్వతి,ఉప్పు అరుణ్,కే . చిన్ని కృష్ణ మాలోత్ ప్రసాద్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పాపకొల్లు పంచాయతీ బచ్చల కోయగూడెంలో మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దయానంద్ వివరాలను వెల్లడించారు.బచ్చల కోయగూడెం గ్రామానికి చెందిన మడి కృష్ణయ్య (55) మద్యానికి బానిసై భార్య రాధమ్మ తో తరచూ గొడవ పడుతూ ఉండేవాడని,పలుమార్లు చనిపోతానని అంటూ ఉండేవాడని,శుక్రవారం కృష్ణయ్య భార్య స్నానానికి వెళ్లిన సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని,భార్య తలుపులు తెరిచి చూసి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే క్రిష్టయ్య మరణించాడని తెలిపారు.కృష్ణయ్య భార్య రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ తెలిపారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆహ్వానం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.శనివారం జరగనున్న కార్యక్రమంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంగీలాల్ నాయక్ కోరారు.

సూర్య
www.suryaa.com



# సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను వెంటనే ప్రారంభించాలి

### ఎఎఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ ప్రేమ్ దయాళ్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ప్రధాన ఆసుపత్రి సిఎంఓ (చీఫ్ మెడికల్ ఆఫీసర్)గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్. ఇందులో భాగంగా పలు అంశాలపై ప్రస్తావించగా అయన సానుకూలంగా స్పందించారని అమలు దిశగా చర్యలు తీసుకుంటా అని చెప్పారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ బోర్డు నిర్వహణ పారదర్శ కంగా నిర్వహించి మెడికల్ బోర్డ్ లో కార్మికులకు నష్టం వాటిల్ల కుండా న్యాయం చేయాల ని సింగరేణి వ్యాప్తంగా పూర్తి స్థాయిలో వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించి సిబ్బందికి పని భారం తగ్గించాలని, వైద్యానికి అనుగుణంగా అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా పూర్తి స్థాయిలో అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని కోరారు. మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలని. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యంతో పాటు పౌష్టికాహారం ఇవ్వాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తులను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## ఒకరు మృతి...మరొకరికి తీవ్ర గాయాలు



**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)–** సుజాతనగర్ సెంటర్లో నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన జరిగింది. సుజాతనగర్ ఎస్ ఐ ఎం రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం ..శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం వైపు నుండి కొత్తగూడెం వెళ్తూ సుజాతనగర్ సెంటర్లో నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న పోడియం దినేష్ (39) అనే వ్యక్తిని, అతని కొడుకు అయినా పోడియం బీమాను ఢీ కొనగా , పోడియం దినేష్ అనే వ్యక్తి చనిపోయినాడు. అతని కొడుకు బీమాకు ముఖం మీద గాయాలు అయ్యాయి. మరణించిన దినేష్ సొంత ఊరు చత్తీస్ఘడ్ లోని సుక్మా జిల్లా. గత ఎనిమిది సంవత్సరాల నుండి ములకలపల్లి లోని ధర్మన్న నగర్ లో ఉంటూ కూలి పని చేసుకుంటూ బతుకుతున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఒక కొడుకు ఉన్నారు. యాక్సిడెంట్ చేసిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కోటగిరి శ్రీనివాసరావు దమ్మపేట కేసు నమోదు చేయడం జరిగింది. ఉదయం మృతుడు ధర్మన్న నగర్ నుండి రాఘవాపురంలోని మామిడి తోటలో కూలి పనికి వచ్చిన తన తమ్ముడైన గంగయ్య వద్ద ఉన్న తన కొడుకు అయినా బీమాను తీసుకొని వెళ్లడానికి వచ్చి రోడ్డు దాటుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పాత కొత్తగూడెం ఇందిరమ్మ కాలనీ సెంటర్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి యూత్ సభ్యులు బండిపల్లి.కిరణ్, మంద.సాంబయ్య ఇల్లందుల.ప్రవీణ్,బానోత్.రవి, మోహన్, వెంకట్ పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా వన్ టౌన్ సిఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్ విచ్చేసి. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వన్ టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ భారతదేశంలో బలహీనవర్గాల పురోగమన చరిత్రతో జ్యోతిరావు పూలే చరిత్ర ముడిపడిందన్నారు. మహిళలకు దళిత బహుజన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలని పరితపించడమే కాకుండా ఉద్యమించిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఒకరి సహాయంకొరకు ఎదురు చూడకుండా తానే ఆ బృహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన వ్యక్తి.మాత్మ జ్యోతిరావు పూలేను యువత ఆదర్శంగా తీసుకోని గొప్ప స్థానంలో ఉండాలన్నారు.త్రీటౌన్ సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే. ఆధునిక యుగ వైతాళికుడు తన తెలివితేటలను, ఆస్తిని సమాజపరం చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. విద్యతోనే సమాజం మారుతుందని గుర్తించారన్నారు. అందుకే తన భార్య సావిత్రిబాయి పూలేని చదివించారని, మహిళ ఉద్యమకారిణిగా నిలిపారన్నారు. దేశంలోనే మొదటిసారిగా బాలికల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడి ముందస్తు అరెస్ట్

## పార్టీలో దళితుల పట్ల నెలకొంటున్న మౌనవివక్ష

### 20 ఏళ్ళు పార్టీ కోసం పనిచేసాను-గడ్డం రాజశేఖర్




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** పార్టీకి నిబద్ధతగా సేవ చేసిన తనను అదే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అని ఇది ఒక దళిత నాయకుడిపై సామాజిక వివక్షతో కూడిన చర్యగా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన నాయకుడు గడ్డం రాజశేఖర్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పర్యటన నేపథ్యంలో నన్ను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ పాలనలో అనేకసార్లు ముందస్తు అరెస్టులు ఎదుర్కొన్నా, రాజకీయ కార్యకర్తగా, ప్రజాస్వామ్యవ్యవస్థపై విశ్వాసంతో వాటిని స్వీకరించాను. కానీ ఈ రోజు అదే నేను నిస్వార్థంగా శ్రమించి అధికారంలోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, అదే పార్టీకి శ్రమించిన ఓ దళిత నాయకుడిగా ఉన్న నన్ను పోలీసులు అరెస్ట్ చేయడం గుండెను బాధ పెట్టే దృశ్యం అన్నారు.ఈ అరెస్ట్ ఎవరి ప్రోద్బలంతో జరిగిందో తెలియదు. కానీ ఇది కాంగ్రెస్ పార్టీ లోపల దళితుల పట్ల నెలకొంటున్న మౌన వివక్షను చాటిచెప్పే చర్యగా కనిపిస్తోందన్నారు. ఒక జిల్లా నాయకుడిగా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాబోతున్న సమయంలో నా స్థానిక హక్కులను ఖాళీ చేయించి, పోలీసులతో అరెస్ట్ చేయించడమంటే ఇది బాధాకరం మాత్రమే కాదు, అసహ్యకరమైందిగా కూడా భావించాల్సిందేనాన్నరు. ఇలాంటి చర్యలు, పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్న కార్యకర్తల నిబద్ధతను దిగజార్చేలా చేస్తాయని ముఖ్యంగా తాను ఓ సామాన్య కార్యకర్తగా, ఓ దళిత నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లుగా జీవితం అంకితం చేశానని. ఈ సందర్భంగా పోలీసులు తీసుకున్న చర్య, పార్టీ లోపల సామాజిక సమానత్వంపై ప్రశ్నలు వేస్తోందన్నారు. ఇది కేవలం తన వ్యక్తిగత బాధ కాదని ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, ముఖ్యంగా పట్టుదలతో పనిచేస్తున్న దళిత, వెనుకబడిన తరగతుల కార్యకర్తలకు సంబంధించిన సమస్యగా భావించాలన్నారు. ఈ ఘటనపై పార్టీ ముఖ్య నేతలకు వ్రాతపూర్వకంగా నివేదిస్తానని. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, బాధ్యత వహించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# సింగరేణి గ్యాస్ వినియోగదారుల వద్ద నుండి అక్రమ వసూళ్లని ఆపండి

## వంగ వెంకట్, ఏఐటియూసి







**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కార్మికుల షేర్ క్యాపిటల్ తో నడుపబతుడున్న సింగరేణి సూపర్ బజార్లలో కార్మికులకు సేవలు రోజురోజుకూ మృగ్యమవుతున్నవి సింగరేణి హెచ్పి గ్యాస్ వినియోగదారులు కేవైసి ని జత చేసుకోవాలని అదే విదంగా హెచ్పి గ్యాస్ స్టౌ , రెగ్యులేటర్ దాని పైప్ ల రక్షణ సంబందించి హెచ్పి కంపెనీ వారు ఇంటింటి సర్వే చేసి గ్యాస్ సంబందిత సమస్యలను తొలగించడానికి సూపర్ బజార్ వారిని ఆదేశించగా సిబ్బందిని నియమించి సర్వే చేయించుచున్నారు. ఆ సిబ్బంది వినియోగదారులనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి దానికి సంబందించిన రశీద్ ఇవ్వకుండా, గ్యాస్ పైప్ లను మార్చకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. విద్యానగర్ కాలనీ నివాసి ఏం .లక్ష్మి భర్త వీరయ్య అనే మహిళా వద్ద అక్రమంగా డబ్బులు తీసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇదే కాక అనేక సంగటనలు వెలుగులోకి వస్తున్నాయి. అలాగే గ్యాస్ సరఫరా అయినట్టుగా ఫోన్ లకు మెసేజ్ లు వచ్చినప్పటికి గ్యాస్ వినియోగదారులకు 10 రోజుల తర్వాత గ్యాస్ డెలివేరి చేస్తున్నారు. అంతేగాక వారి వద్ద నుండి సిబ్బంది అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. గ్యాస్ వినియోగదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న సూపర్ బజార్ సిబ్బంది పట్ల యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరించడం సరైంది కాదని గ్యాస్ సరఫరా పట్ల ఎలాంది అవకతవకలు లేకుండా సకాలంలో వినియోగదారులకు గ్యాస్ చేరే విదంగా సూపర్ బజార్ అధికారులు చర్యలు తెసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కార్యదర్శి,సూపర్ బజార్ మాజీ వైస్ ప్రెసిడెంట్ వంగ వెంకట్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా పూలేకు నిజమైన నివాళి

## సీఎండీ ఎన్. బలరామ్.

### సింగరేణి భవన్ లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) :** మహాత్మా జ్యోతిరావ్ పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరఫున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి పూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.